1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం ఫిబ్రవరి 01, 2024 www.navatelangana.com

శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేయాలి

నవతెలంగాణ-కేతపల్లి



సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై శివతేజ అన్నారు నూతనంగా నియమితులైన ఎస్సై శివతేజను వివిధ గ్రామాల సర్పంచులు సన్మానించారు. ఈ సందర్భంగాఎస్సై శివతేజ మాట్లాడుతూ ప్రజలు శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.ఎస్సైని సన్మానించిన వారి లో కొత్తపేట గ్రామ సర్పంచ్ బచ్చు జానకిరాములు ఉప సర్పంచ్ తండు రాములు, తదితరులు ఉన్నారు.

సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని వడ్డేపల్లి సర్పంచ్ బుషిపాక నీలప్రియ నగేష్, గౌరారం సర్పంచ్ కొమ్ము యాదమ్మ బిక్షం, చిట్టెంపహాడ్ సర్పంచ్ అబ్బనబోయిన చంద్రమౌళి యాదవ్ లకు బుధవారం తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. ఈ సంధృంగా సాయిరాం మాట్లాడుతూ ఐదు సంవ్సరాలపాటు ప్రజలకు సేవలు అందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన వారికి అభినందనలు తెలిపి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన సమితి దేవరకొండ ఇన్చార్జ్ కూన యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

నేటితో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి

- ఇక పంచాయతీల్లో ప్రత్యేక పాలన
- కోట్ల బిల్లులు పెండింగ్?
- రిజర్వేషన్లు మారుతాయేమోనని ఆశావహుల ఆందోళన

పంచాయతీల పాలకవర్గాల గడువు నేటితోనే ముగియనుంది. పార్లమెంటు ఎన్నికల తరువాతే పంచాయతీ ఎన్నికలు అనే సంకేతాలు నేతలు, అధికారులు ఇప్పటికే ఇచ్చారు. దీంతో పంచాయతీల్లో పాలన సాగేందుకు నేతల స్థానంలో అధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకు అధికారుల జాబితాలను సిద్ధం చేశారు.

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1,740 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 844, సూర్యాపేట జిల్లాలో 475, యాదాద్రి జిల్లాలో 421 పంచాయతీలు ఉన్నాయి. ఆయా జిల్లాలో 2019 జనవరి 24, 27, 30 తేదీల్లో రెవెన్యూ డివిజన్ల వారీగా సర్పంచుల ఎన్నికలు నిర్వహించారు. అప్పట్లో ఎన్నికైన పాలక వర్గాలు ఈ నెల 2వ తేదీన బాధ్యతలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో పాలక వర్గాల గడువు ముగుస్తుండటంతో ఎన్నికలకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నెలన్నర ముందే సిద్ధమైంది తప్ప నోటిఫికేషన్ జారీ చేయలేదు. గ్రామపంచాయతీల పాలకవర్గాల గడువు నేడు ముగుస్తుండటంతో ప్రత్యేక అధికారుల పాలన రానుంది.

1,740 మంది అధికారులు అవసరం...

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1,740మంది ప్రత్యేక అధికారుల అవసరముంది. చాలా చోట్ల నచ్చిన అధికారిని నియమించుకునేందుకు రాజకీయ నాయకులు ముమ్మరంగా పైరవీలు సాగిస్తున్నారు. అదేవిధంగా కొన్ని గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు తాము చేసిన అక్రమాలు ఎక్కడ బయట



పడతాయనే భయంతో నిక్కచ్చిగా ఉండి కఠినంగా వ్యవహరించే అధికారి కాకుండా, అనుకూలంగా ఉండేవారికి పోస్టింగ్ ఇచ్చేలా పైరవీలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

రిజర్వేషన్లపై నేతల్లో ఆందోళన...

గ్రామ పంచాయతీల్లో రెండు పర్యాయాలు ఒకే రిజర్వేషన్లు ఉండేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 2019లో జరిగిన ఎన్నికల ప్రకారం అప్పటి రిజర్వేషన్ ఈ ఏడాది జరిగే పంచాయతీ ఎన్నికల్లో కూడా కొనసాగించాల్సి ఉంటుంది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత రిజర్వేషన్లను కొనసాగించే అవకాశాలు దాదాపు ఉండవని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అప్పటి రిజర్వేషన్లు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ప్రభావం పడే అవకాశం ఉండటంతో ఆ పార్టీ అవకాశాలను గండి కొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అసెంబ్లీలో రిజర్వేషన్లపై చట్టం తీసుకురానున్నట్టు తెలుస్తోంది.

కోట్ల బిల్లులు పెండింగ్?...

గత ప్రభుత్వం హయంలో సకాలంలో నిధులు రాకపోవడంతో గ్రామపంచాయతీలు అప్పుల కుప్పలుగా మారిపోయాయి. దీంతో పెండింగ్‌లో ఉన్న బిల్లులతో పాటు తమ పదవిని పొడిగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఐదేళ్లలో సర్పంచులకి సరిగా నిధులు రాకున్నా ప్రభుత్వం హడావుడి చేసింది. దీంతో చాల మంది సర్పంచులు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసారు. ముఖ్యంగా నూతన గ్రామ పంచాయతీల నిర్మాణం, శ్మశాన వాటిక, ప్రకృతి వనంలాంటి కార్యక్రమాలను టార్గట్‌గా పెట్టింది. అప్పటి ప్రభుత్వం. చాలా మంది సర్పంచులు స్వయంగా ఈ పనులను చేసారు. కాని బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరిగింది. కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఆస్తులు అమ్మి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లు కుడా ఉన్నారు. దీనికి తోడు రెండేండ్లు కరోనా కారణంగా శానిటేషన్ ఇతర పరిశుభ్రత కోసం గ్రామ పంచాయతీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆ నిధులు కూడా సరిగా మంజూరు కాలేదు. దీంతో సర్పంచులే ఏదోవిధంగా నిధులని సమకూర్చుకున్నారు.నేటి నుండి స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగనుంది. పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేసిన తరువాతనే స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగించాలని సర్పంచులు కోరుతున్నారు.



నకిరేకల్ పట్టణ సుందరీకరణ ప్రథమ లక్ష్యం

- నిధులకు వెనుకాడను.. నాణ్యతలో రాజీపడను..
- ఎమ్మెల్యే వేముల వీరేశం
- నకిరేకల్ సర్కిల్ సైజును తగ్గించండి
- ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోట నిర్మించండి
- చర్చలో పట్టణ ప్రముఖులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన సర్కిల్ సైజును తగ్గించాలని, ప్రజలకు అసౌకర్యంగా వేర్వేరుగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోట ఉండే విధంగా నిర్మించాలని నకిరేకల్ పట్టణ ప్రముఖులు మేధావులు నాయకులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. బుధవారం స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ పట్టణ అభివృద్ధి చర్చ సమావేశం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, మేధావులు, నాయకులు మాట్లాడుతూ గత పాలకుల పాలనలో పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు కూల్చివేశారని, ప్రస్తుతం ఏ కార్యాలయం ఎక్కడుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసి రోడ్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్‌ను వేరే ప్రాంతానికి తరలించి, దానిని షాపింగ్ కాంప్లెక్స్ గా పునర్ నిర్మించాలని కోరారు. అదేవిధంగా మూసి రోడ్డు మార్కెట్ రోడ్డు తాటికల్ రోడ్లను విస్తరించాలని కోరారు. నకిరేకల్ సర్కిల్ లో ఇందిరాగాంధీ విగ్రహం, నర్రా రాఘవరెడ్డి విగ్రహం, పట్టణంలో నక్రేకల్ ప్రధమ సర్పంచ్ పన్నాల పుల్లారెడ్డి తో పాటు పలువురు విగ్రహాలు పెట్టాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ పట్టణాన్ని మరింత సుందరీకరణ చేయడమే తన లక్ష్యమని అందుకోసం ఎన్ని నిధులైన తెచ్చేందుకు వెనకాడేది లేదని నాణ్యతలో ఏమాత్రం రాజీపడమన్నారు. గతంలో ఉన్న పాలకులు పట్టించుకోకపోవడం వల్ల పట్టణంలోని డ్రైనేజీ రోడ్ల వ్యవస్థ సక్రమంగా లేదన్నారు ప్రజలు వీటిని గుర్తించనన్నారు ఇప్పటికైనా మాస్టర్ ప్లాన్ తో ముందుకు పోయి భవిష్యత్ తరాలకు సుందరమైన నకిరేకల్ పట్టణాన్ని అందించేందుకు తాను సిద్ధమన్నారు. వివిధ సమస్యలపై ప్రముఖుల నుండి వచ్చిన సలహాలను స్వీకరించి ప్రతి సమస్య ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, మున్సిపల్ చైర్మెన్‌రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కమిషనర్, బాలాజీ వివిధ పార్టీల నాయకులు మాచర్ల సైదులు నకరే కంటి ఏసు పాదం యాతాదుల అంజయ్య సకినాల రవి పొన్నాల రాఘవరెడ్డి కొండ జానయ్య బ్రహ్మదేవర రమేష్ వీర్లపాటి నరసింహారావు ఎర్ర శంభు లింగారెడ్డి గజ్జల సూర్యప్రకాశరావు బ్రహ్మదేవర రామ్మోహన్, ప్రముఖులు, మేధావులు డి సూర్య కుమార్ పోతుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ రింగు రోడ్డులో రాఘవరెడ్డి విగ్రహం ప్రతిష్ఠించాలి

నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న సర్కిల్ లో నకిరేకల్ ఎమ్మెల్యేగా మూడు దశాబ్దాలు సేవలందించిన నర్ర రాఘవరెడ్డి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్ కోరారు. నకరేకల్ పట్టణం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల కారిడార్ కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా మునిసిపాలిటీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించినట్లయితే మునిసిపాలిటీకి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. సులబ్ కాంప్లెక్స్ డ్రైనేజీ మురుగును సాఫీగా పోయే విధంగా పెద్ద డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోట ఉండే విధంగా నిర్మాణం చేయాలని కోరారు. ప్రస్తుతం మూసి రోడ్డులో నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని కోరారు.

ధనలక్ష్మి మృతికి చెరుపల్లి సంతాపం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన పిల్లలమర్రి ధనలక్ష్మి (60) అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు సంతాపం తెలిపారు.వారం రోజుల పాటు దంపతులు ఇరువురు తీర్థ యాత్రలకు వెళ్ళి, నల్లగొండ లో బుధవారం తెల్లవారు జామున రైలు దిగే సందర్భంగా ప్రమాదవశాత్తు కిందపడి మరణించడం బాధాకరం అని అన్నారు.చిట్యాలలో ధనలక్ష్మి మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి, తమకు విడదీయరాని బంధం ఉందని ఆయన అన్నారు.ధనలక్ష్మి కుటుంబ సభ్యులను ఓదార్చి,తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పార్టీ నాయకులు శీలా రాజయ్య,నారబోయిన శ్రీనివాసులు , కందగట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు మనోవికాసానికి దోహదం

నవతెలంగాణ-నల్గొండటౌన్

మంచి పుస్తకాలు పిల్లల మనోవికాసానికి దోహదపడగలవని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. వెంకటేశం అన్నారు. బుధవారం మేళ్లదుప్పలపల్లి ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన రచయితో పాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఉచితంగా కథల పుస్తకాలు అందజేశారు.



ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పుస్తకాలు చదువడం వల్ల పిల్లలలో నైతిక విలువలు పెంపొందగలవని, బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు, బహుమతి వంటి అనేక పుస్తకాలతో విద్యార్థులకు ఉపయోగపడే అనేక పుస్తకాలు అందజేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మిపతి,తెలుగు ఉపాధ్యాయులు రాఘవా చారి, కోమటిరెడ్డి అరుణ తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టులో టెండర్ల వేలం పాట

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టు లో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం గట్టుకింద అమ్మవారి ఆలయము వద్దషాపు నెం. 1 కిరాయి హక్కు గట్టు కింద అమ్మవారి ఆలయం వద్ద షాపు నెం. 4 కిరాయి హక్కు, వడిబియ్యం సేకరించుకునే హక్కు,గట్టు కింద అమ్మవారి ఆలయం వద్దషాపు నెం. 2 కిరాయి హక్కు గట్టుక్రింద అమ్మవారి ఆలయం వద్ద షాపు నెం. 3 కిరాయి హక్కుకూరగాయలు సప్లయి చేయు హక్కు టెండర్లు వేలం పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి నవీన్ దేవాదాయ శాఖ పరిశీల కురాలు వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదుపై అవగాహన

నవతెలంగాణ-హాలియా

హాలియా బ్రైం పాఠశాలలో పని చేస్తున్న అధ్యాపక బృందానికి త్వరలో జరగబోతున్న ఓట్ల గురించి అవగాహన కలిపించడానికి బుధవారం ఓట్ల నమోదు కార్యక్రమ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. ఆయనను పాఠశాల యాజమాన్యం మందా నరేందర్ రెడ్డి , ప్రిన్సిపాల్ కోటి రెడ్డి 'శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో తనిఖీ

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ డిగ్రీ గురుకుల కళాశాలను బుధవారం ఎంజీ యూనివర్సిటీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో ల్యాబ్స్ ప్రవేశాలు అకాడమిక్ రిజిస్టర్ లను పరిశీలించారు అనంతరం అధ్యాపక బృందానికి పలు సూచనలు చేశారు. తనిఖీ లలో యూనివర్సిటీ అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ అంజిరెడ్డి ,ఆకుల రవి, ప్రశాంతి జయంతి పాల్గొన్నారు .వారి వెంట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రసన్న లక్ష్మి ఉన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ-దేవరకొండ

నియోజకవర్గంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. దుబ్బతండా గ్రామ పంచాయతీ నూతన భవనం , మైనంపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, పడమటిపల్లి, కమలాపురం, తాటి కోల్ గ్రామాల్లో సీసీరోడ్లను ప్రారంభించారు. మర్రిచెట్టు తండాలో కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులకు,మైనంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులకు దేవరకొండ నుంచి శక్యతండా మీదుగా కాసరం వెళ్లే బిటి రోడ్డు నిర్మాణం ,వైదొనివంపు గ్రామంలో సీసీ రోడ్డులను,పాఠశాల ప్రహరీ గోడ, గ్రామపంచాయతీ ప్రహరీ గోడ పనుల ,సభవత్ తండా లో



రోడ్డు పనులకు,కొమ్మేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు , సూర్యతాండలో గ్రామపంచాయతీ భవనం, వడిత్య తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, మాజీ ఎంపీపీ పళ్ళ నరసింహారెడ్డి, ఎంపీడీవో శర్మ, సర్పంచులు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ,దీప్లా, శ్రీను నాయక్ ,కిన్నెర యాదయ్య, లోకసాని రజిని శ్రీధర్ రెడ్డి ,నల్లగాసు పాపమ్మ, ఎంపీటీసీ కో ర గౌతమి రామ్ సింగ్, పర్వతాలు పాల్గొన్నారు.

ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జున సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం సచివాలయంలో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ మిర్యాలగూడ హుజూర్‌నగర్ కోదాడ ఆయకట్టు పరిధిలో రైతులు 30 శాతం వరి నాట్లు వేసుకున్నారని,సాగునీరు విడుదల అవుతుందని కొందరు, బోరు బావుల కింద మరికొందరు రైతులు వరినట్లు వేసుకున్నారని ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గిపోయి బోర్లు బావులు ఎండిపోయాయన్నారుఈ కార్యక్రమంలో తాటికొండ విక్రమ్, శ్యామ్, ఇంద్రం పాల్గొన్నారు.

3న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మఠ్రిగూడ

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 3న మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు,పలు శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఉమ్మడి జిల్లాలో కరువు విలయతాండవం

- రేపు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎస్ఈ కార్యాలయం ఎదుట దర్నా
- తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా కరువు విలయతాండవం చేస్తున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాగర్ ఆయకట్టు, ఎస్ఎల్‌బీసీ, వరదకాలువ కింద బోర్లు, బావులు, చెరువులు, కుంటలు, వాగులు, బంధాలపై ఆధారపడి 30శాతం మాత్రమే రైతులు వరి నాట్లు వేసుకున్నారని పేర్కొన్నారు. కాని వర్షాలు లేక చెరువులు, కుంటలు, వాగులు, బందాలు నీరులేక ఎండిపోవటంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి బోర్లు, బావులు ఎండిపోయయని, వరి పొట్ట దశలో ఉన్న పంటపొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఎకరానికి 25 వేలకు పైగా ప్రవేటు అప్పులుతెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు ఆందోళన ఆవేదనతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. సాగర్లో ప్రస్తుతానికి 520 అడుగుల నీరు ఉండి 15 టీఎంసీలు వాడుకోవటానికి అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 505 అడుగుల నీటి మట్టం ఉన్నప్పుడు నీటిని విడుదలచేసి చెరువులు, కుంటలను నింపి పంటలను కాపాడిన సందర్భం ఉందని తెలిపారు. తక్షణమే సాగర్ నీటిని విడుదల చేసి సాగర్ ఆయకట్టు తోపాటు ఎస్ఎల్‌బీసీ వరదకాలువ కింద సాగుచేసిన పంటలను కాపాడుతూ చెరువులు, కుంటలు నింపి భూగర్భజలాలను పెంచాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఈ నెల 2 శుక్రవారం ఉదయం 11-00 గంటలకు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ధర్నాలో రాజకీయాలకతీతంగా రైతులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సాహితీ మేఖల కరపత్రం విడుదల

నవతెలంగాణ-చండూరు

తెలంగాణలోనే మొట్ట మొదటి సాహితీ సంస్థ చండూరు సాహితీ మేఖల 90 ఏండ్ల వేడుకల కరపత్రాన్ని చండూరులో బుధవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఎలుగెత్తి చాటిన దాశరథి రచించిన తొలి కావ్యం అగ్నిధార ను ప్రచురించిన ఘనత సాహితీ మేఖలదని కొనియాడారు. సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు కవీరత్న అంబటి పూడి వెంకటరత్నం శాస్త్రి చండూరును సాహితీ బృందావనం గా తీర్చి దిద్దారని, సాహితీ మేఖల సభ్యులు,పులిజాల, ధవళ,సిరిప్రగడ, మద్దోజు సత్యనారాయణలు మొదలైనకవులకు చెందిన 120 సాహిత్య రచనలను ప్రచురించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు సాహితీ మేఖల వ్యవహర్త మంచుకొండ చిన భిక్షమయ్య, మద్దోజు సుధీర్ బాబు, గంగాధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెయింటింగ్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పెయింటర్ మాధవరెడ్డి కుటుంబానికి మిర్యాల గూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రూ.6 వేల నగదు, క్వింటా బియ్యం అందజేశారు. ఆపదలో ఉన్న కార్మికుల కుటుంబాలను సంఘం



ఆదుకుంటుందని సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి తెలిపారు. బీఎం నాయుడు, ఎండి నజీర్, ఎల్లమ్మ, కనకమ్మ మంద రాజు దాతల సాయంతో వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బీఎం నాయుడు, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు, కోశాధికారి పాశం గోవర్ధన్ రెడ్డి, బుజ్జిబాబు, కార్యదర్శి ఎస్పీ సైదులు నాయక్, ప్రసాదు, వెంకన్న, ఎల్లమ్మ, శాంతమ్మ, కనకమ్మ, నాగరాజు, శీను, మాధవ రెడ్డి, అలీమ్, కోటేష్, ఎండి గౌస్ పాల్గొన్నారు.


పత్తి సాగు విధానం పై శిక్షణ

నవతెలంగాణ-డిండి

కృషి విజ్ఞాన కేంద్రం, కంప సాగర్, త్రిపురారం మండలం ఆధ్వర్యంలో డిండి మండలం లోని ఎర్రగుంటపల్లి గ్రామము లో బుధవారం అధిక సాంద్రత పద్ధతి లో పత్తి సాగు విధానం పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. శ్రీనివాస రావు మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి లో పత్తి సాగు విధానం, పెరుగుదల హార్మోన్ ల పిచికారీ, పెట్టుబడి నికర ఆదాయల గురించి వివరించారు. శాస్త్రవేత్త చంద్ర శేఖర్ ఎరువుల వినియోగం, పత్తి కర్రను నెలలో కలియదున్నడం వల్ల కలిగే ఉపయోగల గురించి, మండల వ్యవసాయంధికారి నాగేశ్వర రావు మాట్లాడుతూ పత్తి పంట తర్వాత అపారల సాగు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రాణి, రైతులు మురళి, విష్ణు వర్ధన్ రెడ్డి, పెద్దయ్య ,యంగ్ ప్రొఫెషనల్స్ చక్రవర్తి, వీరభద్రుడు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-శాలిగౌరారం




శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో బుధవారం సర్పంచ్ బోడ నర్సయ్యను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదేండ్ల కాలంలో గ్రామాభివృద్ధికి సర్పంచి బోడ నరసయ్య ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్లగొండ వినోద, పంచాయతీ కార్యదర్శి, అనిల్, కరోబార్ మున్ని వీరయ్య, వార్డ్ నెంబర్ దొనకొండ శైలజ దానబోయిన లలిత బైరిగొండ పద్మ మిర్యాల భాస్కర్, గ్రామ సిబ్బంది జనార్ధన్, కాశయ్య, ఉపేందర్, రాములు, బిళ్ళ కంటి శ్రీను, బొమ్మ రాతి ఉప్పలయ్యదొనకొండ అంజయ్య, అవరోజు వెంకన్న, పోలే వినోద్, జడ పరమేష్ కొప్పు సైదులు నల్లగొండ వీరయ్య, భూపతి శ్రీను ఉబ్బలి రాములు మాధ వెంకన్న సాధ బోయిన వెంకన్న పాల్గొన్నారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- 16న కార్మికుల సమ్మె -గ్రామీణ భారత్ బంద్

నవతెలంగాణ-నల్గొండటౌన్/నల్లగొండ కలెక్టరేట్

అంగన్వాడీ వ్యవస్థను సంస్థాగతంగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని స్కీం వర్కర్లు కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్గొండ పట్టణంలోని మాన్యం చెల్క, గొల్లగూడ, షేర్ బంగ్లా, చైతన్యపురి, లలో వేర్వేరుగా అంగన్వాడీ సెక్టర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా అంది కార్మిక సంఘాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో పాదూరి లక్ష్మి , ప్రమీల, మణిరూప, రేణుక, జ్యోతి, యాదమ్మ, ప్రకృతాంబ, సునంద, సముద్రమ్మ సరస్వతి , సునీత, రాజేశ్వరి ం పాల్గొన్నారు



నల్లగొండకలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని గొల్లగూడ భారత ఆహర సంస్థ గోదాముల దగ్గర సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్సిఐ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పల్లె నగేష్ కార్యదర్శి సుంకరబోయిన వెంకన్న, కోశాధికారి వట్టిపల్లి వెంకన్న, రమేష్, రవి, యాదయ్య, రాములు, శంకర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక, కర్షక, రైతు కూలీల పట్ల అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న జరగబోయే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న సారథ్యంలో బుధవారం ఐసిడిఎస్ నార్కట్ పల్లి ,అక్కనపల్లి సెక్టార్లో పనిచేస్తున్న అంగన్వాడి సిబ్బందితో కలిసి సూపర్‌వైజర్లకు సమ్మె నోటీస్ అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు పెంచాలని అంగన్వాడీ టీచర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు లక్ష్మి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

సైన్స్ సంబురాల పోస్టర్ అవిష్కరణ

నవతెలంగాణ-మునగాల

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి జిల్లా సైన్స్ సంబరాల గోడ పత్రికను బుధవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఈ నెల3వ తేదీన మండలకేంద్రంలో జరిగే సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలకా బిందు,సర్పంచ్ చింతకాయల ఉపేందర్,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్, విశ్రాంత హెచ్చ్రీం ఓరుగంటి రవి, మండల ప్రముఖులు శ్రీ నల్లపాటి శ్రీనివాస్, జేవీవీ జిల్లా అధ్యక్షులు గొల్లమడి రమేష్‌బాబు, వైవీ.నారాయణరెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు

నవతెలంగాణ-మద్దిరాల

మద్దిరాల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మధునాయుడికి మండలంలోని వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.ఎస్సైని కలిసిన వారిలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడి కుమారస్వామి, అంగిరేకుల రామమూర్తి, తాళ్లపల్లి సురేష్,ఆవుల రాముర్తి కొమ్ము అంజయ్య ఉన్నారు.



రేపు సాగర్ ఎస్ఈ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని కోరుతూ ఫిబ్రవరి 2న సాగర్ ఎస్ఈ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు.సాగర్ ఎడమ కాల్వ పరిధిలో బోరు బావుల కింద సాగుచేసిన వరిచేలు చేతికొచ్చే దశలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సాగర్ ప్రాజెక్టులో నీటి లభ్యతను బట్టి ఎడమకాల్వకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపి భూగర్భ జలాలు పెంపొందించి పంటలను కాపాడాలని కోరారు.భవిష్యత్ అవసరాల రీత్యా ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ముందుగా ఎడమకాల్వ పరిధిలో చెరువులను నింపి రైతుల ఇబ్బందులు తొలగించాలన్నారు.సీపీఐ(ఎం), రైతుసంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.దీని వ్యతిరేకిస్తూ ఈనెల 2వ తేదీన సాగర్ ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామన్నారు.రైతాంగానికి రావలసిన రైతుబంధు డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు.గత ప్రభుత్వం సీపీఐ(ఎం) కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టియాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు,బుర్రి శ్రీరాములు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.



ఎంపికైన స్టాఫ్‌నర్సుకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా నుండి నూతన స్టాఫ్‌నర్సులుగా నియామకం పొంది హైదరాబాద్‌లో లాల్‌బహదూర్ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా లైజనింగ్ అధికారుల పర్యవేక్షణలో జిల్లా నుండి 213 మంది స్టాఫ్‌నర్సులను బుదవారం 6 ఆర్టీసి బస్సులలో స్థానిక మెడికల్ కళాశాల వద్ద హైదరాబాద్ పంపేందుకు బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నుండి ఎంపికైన స్టాఫ్‌నర్సులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీఎంహెచ్ఓ కోటాచలం, ఏరియాస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్‌రెడ్డి, మెడికల్‌కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శారద, మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు బహూకరణ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఆత్మకూరు ఎస్ గ్రామానికి చెందిన బైరెడ్డి పోతన్‌రెడ్డి కుమారుడు బైరెడ్డి విహన్‌రెడ్డి మొదటి పుట్టినరోజు సందర్భంగా ఆత్మకూర్‌ఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో,అంగన్వాడీ సెంటర్‌లో విద్యార్థుల అందరికీ ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతన్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో గ్రామంలోని చిన్న పెద్ద ,యువకులు తోచినంత సహాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, వనజ,ప్రభాకర్,యాదగిరి, గౌసియా, బైరెడ్డి వెంకటరెడ్డి,చందా కృష్ణమూర్తి, పందిరి మాధవరెడ్డి, గుండ్ల లింగయ్య అబ్బగానిమధు, గుణగంటి వెంకన్న, కారింగుల లింగయ్య, కప్పల మధు, జంపాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా పశువైద్య శిబిరం

నవతెలంగాణ-మేళ్లచెర్వు

స్థానిక మై హోం సిమెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్ మేళ్లచెర్వు, పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సూర్యాపేట జిల్లా సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని బుధవారం యూనిట్ హెడ్ ఎస్.శ్రీనివాసరావుతో కలిసి జిల్లా వెటర్నరీ అధికారి దామెర్ల శ్రీనివాస్‌రావు, జెడ్పీటీసీ లక్ష్మీ గోవింద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మై హోం సిమెంట్స్ ఆధ్వర్యంలో ప్రతిఏడాది పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా టీకాలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు.మేళ్లచెర్వు పశువైద్యశాల డాక్టర్ ఉషారాణి గాలికుంటు వ్యాధి సోకకుండా గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించి టీకాలు వేస్తున్నట్టు పేర్కొన్నారు వీటిని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ఉచిత మెగా క్యాంపులో సుమారు 240 గేదెలకు చికిత్స చేశారు.7900 మేకల గొర్రెలకు, 420 కోళ్లకు ఉచితంగా మందులు,వ్యాక్సిన్ వేశామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వెటర్నరీ డాక్టర్స్ ఉషారాణిశ్రీనివాసరెడ్డి, మైహోం సంస్థ జనరల్‌మేనేజర్ డాక్టర్ కె.నాగేశ్వరావు,అడ్వయిజర్ జగన్నాథరావు, రత్నం,ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఘనంగా సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారంతో అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఐదేండ్లపదవి కాలాన్ని పూర్తి చేసుకున్నందున వారికి బుధవారం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్, ఎంపీడీఓ ఉమేష్ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ నవీన్,పర్సాయపల్లి ఎంపీటీసీ రాచకొండ గీతసురేష్ పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి అధ్యక్షతన సర్పంచుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత ఐదేండ్లలో గ్రామాలలో జరిగిన కార్యక్రమాలపై ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవ్,ఏపీఓ ఈశ్వర్, ఎంఈఓ ధారాసింగ్, సీనియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్: సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారికి మండల పరిషత్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చూడి లింగారెడ్డి, ఎంపీడీవో ఇందిరా,తహసీల్దార్ శ్రీనివాసరావు,మండల విద్యాధికారి రాములునాయక్, వైద్యాధికారి ఆశ్రిత,ఏఈ లావణ్య,ఏపీవో శ్రీరాములు, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి,ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు కనకటి సునీత వెంకన్న,కొచ్చర్ల బాబు,గుర్రం సత్యనారాయణ,మరాటి రామస్వామి,శంకర్ నాయక్, బొల్లెపల్లి అశోక్,బదావత్ సావిత్రి చక్రధర్,కొంపెల్లి రామ్‌రెడ్డి,ఎంపీటీసీలు గాడుదుల రజిత లింగరాజు,చురకంటి జానమ్మ పాల్గొన్నారు.



ఆత్మకూర్‌ఎస్‌లో..



అర్వపల్లిలో..



నూతనకల్‌లో..

ఆత్మకూర్‌ఎస్ ఎస్ఐగా సైదులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఆత్మకూర్‌ఎస్ ఎస్సైగా వై.సైదులు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఆత్మకూర్‌ఎస్ ఎస్సైగా ఉన్న వెంకట్‌రెడ్డిని సూర్యాపేట జిల్లా వీఆర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నాగారంలో పని చేసిన వై.సైదులు నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.



మండలవాసికి నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రానికి చెందిన బొడ్డు నాగార్జున్ తండ్రి వెంకటయ్య ఇటీవల నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ ఫలితాలలో ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నాగార్జునను పలువురు బంధుమిత్రులు, గ్రామస్తులు అభినందించారు.



ఖబడ్దార్ జగదీశ్‌రెడ్డి.. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఖబడ్దార్ జగదీశ్‌రెడ్డి.. తమ నాయకులను విమర్శించేముందు ఆచితూచి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హెచ్చరించారు.బుధవారం తిరుమలగిరి మున్సిపల పరిధిలోని లక్ష్మీనగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ అధికారంలో ఉండి పది సంవత్సరాలు రాష్ట్రాన్ని మొత్తం దోచుకు తిన్నారని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన జగదీశ్‌రెడ్డి తన పదవికి న్యాయం చేయలేక పోయాడని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో వేలకోట్ల రూపాయలు దోచుకుని నేడు ఆయన కుబేరడయ్యాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసినప్పుడు ఎలా ఉంది నీ పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందో ప్రజలకు తెలుసన్నారు.తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన తనను అణచివేయాలనే ఉద్దేశంతోనే రెండు పర్యాయాలు నాకు టికెట్ ఇవ్వకుండా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు సహకారంతో జగదీశ్‌రెడ్డి నాకు టికెట్ రాకుండా తీరని అన్యాయం చేశారనిఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో తనతో కలిసి పనిచేసి తనను అన్ని రకాలుగా వేధింపుల గురి చేయడమే కాకుండా ఇబ్బందులకు గురి చేశారనిచెప్పారు. మండల కేంద్రంలో గతంలో గిడ్డంగుల ప్రారంభోత్సవం సందర్భంగా తనకు కనీసం ఆహ్వానం పంపకుండా అవహేళన చేశారనిచెప్పారు. మీరు ఎంత అవమానం చేసిన తాను ఈరోజు తుంగతుర్తి ప్రజల ఆశీర్వాదంతో 50వేల మెజార్టీతో ప్రజలు గెలిపించి హక్కున చేర్చుకున్నారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా పనిచేస్తున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని ప్రస్తుత మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు జగదీశ్‌రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆయన చెప్పారు.నేడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేశ్, నాయకులు పేరాలవీరేష్, కందుకూరి లక్ష్మయ్య, సుంకరి జనార్ధన్, మూల అశోక్‌రెడ్డి, తిరుమణి యాదగిరి, జుమ్మిలాల్,బత్తులశ్రీను, దాచేపల్లి వెంకన్న, కృష్ణానాయక్, ఫత్తేపురం సుధాకర్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ ట్రాఫిక్ సీఐపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్న సూర్యాపేట ఆర్టీసీ డిపో ట్రాఫిక్ సీఐ నాగశ్రీపై తీసుకోవాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపో గేటు ఎదుట ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాగశ్రీ తనఇష్టానుసారంగా కార్మికులను ఇబ్బందులకు గురి చేసే విధంగా డ్యూటీ చార్ట్ వేస్తుందన్నారు.2019 సమ్మె సందర్భంగా 14 మంది డిపో కార్మికులు కేసు విషయమై కోర్టుకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ ఇవేమీ పట్టించుకోకుండా డ్యూటీకి రావాల్సిందే అంటూ డ్యూటీలు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఆమె ఎక్కడ పని చేసినా కార్మికులను ఇబ్బందులకు గురిచేసేలా వ్యవహరించిందని, ఈవిషయంలో ఆర్టీసీలోని అందరికీ తెలుసన్నారు. సూర్యాపేట డిపోలో చాలాకాలంగా సూపర్వైజర్లు, ఏడీసీలు పాతుకుపోయి కార్మికులపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని ఆరోపించారు.సూపర్వైజర్లు, అక్రమ వసూళ్లకు తెర లేపారని, దీనిపై విచారణ చేపట్టాలన్నారు. కార్మికులపై యాజమాన్యం మొండి వైఖర్ని అవలంబిస్తుందన్నారు. అనారోగ్యం, డ్యూటీలో సంబంధిత బంధువులు చనిపోతే డ్యూటీ చేసిన కూడా మస్టర్ ఇవ్వకుండా గైర్హాజరు వేస్తుందన్నారు. మహిళలకు ప్రకృతిగా వచ్చే ఇబ్బందులు తెలియజేస్తే వారి పట్ల నాగశ్రీ నిరంకుశంగా వ్యవహరిస్తూ ఎవరికి ఫిర్యాదు చేసినా నన్ను ఏం చేయలేరంటూ మాట్లాడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు ఎస్ఎస్.గౌడ్, బత్తుల సుధాకర్, అంజయ్య, లచ్చయ్య, ఎన్సీ సైదులు, ఉప్పల లక్ష్మయ్య, మధుసూదన్‌రావు, వెంకన్న, గుండు రమేష్, సైదులు, వెంకటేశ్వర్లు, వీరయ్య, లింగయ్య, ఎమ్మార్ స్వామి, శ్రీ కంఠం, సుజాత తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమనేతపై మాజీ సీఎం కేసీఆర్‌పై కుతంత్రం

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రొఫెసర్ కోదండరాంపై మాజీ సీఎం కేసీఆర్ కుట్ర మరోసారి బహిరంగమైనదని .తెలంగాన రాజన్న సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్ అన్నారు.బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందస్తు ప్రణాళికతోనే కోదండరాం ప్రమాణ స్వీకారాన్ని వాయిదా వేయించి కోర్టులో కేసు వేశారని ఆరోపించారు.ఉద్యమ నాయకుడు చట్టసభల్లోకి వస్తుండంటేనే కేసీఆర్ వణికిపోతున్నారన్నారు.గత ప్రభుత్వ అవినీతిని చట్టసభల్లో నిలదీస్తారనే భయంతోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రూ.వందల కోట్లు ఖర్చు పెట్టి ఆయన్ను ఓడించారన్నారు.ఇప్పుడేమో కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్‌ను ఎండగడతామన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్, చివ్వెంల మండల అధ్యక్షుడు సుమన్‌నాయక్, జిల్లా నాయకులు యాకూబ్ రెడ్డి, గోపి, మల్సూర్ నాయక్,రాం బాబుగౌడ్, నవీన్,కార్తీక్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ప్రసాద్ సంస్కరణసభకు హాజరైన ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నందిగామ ప్రసాద్ సంస్కరణ సభకు బహుజన సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరై ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.అనంతరం నందిగామ ప్రసాద్ కుమారుడు, ప్రముఖ న్యూరాలజిస్ట్ నందిగామ ప్రతాప్‌ను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి రాపూర్ నవీన్‌కుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కొండా భీమయ్యగౌడ్,జిల్లా ఇన్‌చార్జి రవికుమార్, అరుణ క్వీన్,పెద్దపంగు ఉపేందర్, కె.నర్సింహాస్వామి, కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



'మండల అభివృద్ధికి కృషి చేయాలి'

నవతెలంగాణ-చిలుకూరు

మండల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.బుధవారం మండలంలోని జెర్రీపోతులగూడెం గ్రామంలో రూ.9లక్షల వ్యయంతో సీసీరోడ్లు, రూ.39లక్షల వ్యయంతో మన ఊరు మన బడి కార్యక్రమం, బేతవోలు గ్రామంలో సీసీరోడ్డు, అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించారు. చెన్నారిగూడెం గ్రామంలో సబ్‌హెల్త్ హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఆచార్య గూడెం గ్రామంలో రూ. 32 లక్షల వ్యయంతో రెండుబిడ్జిలను ప్రారంభించారు. మండలకేంద్రంలో రూ. 9 లక్షలతో సీసీరోడ్లను ప్రారంభించారు. రామాపురం గ్రామంలో మన ఊరు- మన బడి రూ. 10 లక్షలతో నిర్మాణం చేసిన పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల లోని అధికారులు, ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య,జెడ్పీటీసీ బొలిశెట్టిశిరీషనాగేంద్రబాబు, ఎంపీడీవో ఈదయ్య, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు, ఆయా గ్రామాల సర్పంచులు వట్టికూటి చంద్రకళనాగయ్య, నలబోలు సుజాతశ్రీనివాసరెడ్డి, కమతం కొండలు,మూసి లక్ష్మీనారాయణ,కోడారు వెంకటేశ్వర్లు, మీసాల గంగాలింగయ్య పాల్గొన్నారు.





ప్రజాప్రతినిధులను సన్మానించిన ఆర్ఎంపీలు

నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందులసామేలుతో పాటు స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డిని, నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ చైర్మెన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డిలను మండలంలోని ఆర్ఎంపీలు బుధవారం మండలకేంద్రంలో శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, ప్రధాన కార్యదర్శి జటంగి కృష్ణ, కోశాధికారి పొదిలవెంకటయ్య, ఉపాధ్యక్షులు గడ్డమీది ఆదినారాయణ, సహాయ కార్యదర్శి బత్తుల విజయ్ కుమార్, జోనల్ ఈసీ సభ్యులు బంటు గణేష్, మొగుళ్ళ రమేష్, గుండాల శ్రీశైలం,భుక్యా లక్ష్మామద్దిరాల మండల ప్రధాన కార్యదర్శి దోమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని గోరంట్లలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్‌నాయకులు చల్లా తేజ సహకారంతో వారి ఆదేశాల మేరకు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించినట్లు యువజన కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడి కుమారస్వామి తెలిపారు.బుదవారం పాఠశాల లో విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసి మాట్లాడుతూ చల్లా తేజ పేద విద్యార్థులకే కాదు ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను ఆదుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి సురేష్ గౌడ్ అంగిరెకుల రాంమూర్తి ఆవుల రాంమూర్తి,తదితరులు పాల్గొన్నారు .

నర్సరీ పనుల్లో వేగం పెంచాలి

- అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంక

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నర్సరీ పనుల్లో వేగం పెంచి హరితహారం కార్యక్రమం వరకు అన్ని గ్రామ పంచాయతీల నర్సరీలలో మొక్కలు సిద్దంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నర్సరీని అకస్మికంగా తనిఖీ చేసిన ఆమె మాట్లాడారు.మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని నాటిన ప్రతి మొక్కకూ నీరందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ రవి, ఈసీ ఏకస్వామి, ఏపీఎం అజయ్‌నాయక్, టెక్నికల్ అసిస్టెంట్స్ వెంకటేశ్వర్లు, కవిత, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



సత్తా చాటిన బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల స్థాయి పోటీలో పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థి సత్తా చాటారని బెజ్జంకి జగన్మోహనరెడ్డి బుధవారం పేర్కొన్నారు. పోటీ పరీక్షలో స్థానిక బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న ఎం క్లింటన్ కోదాడ మండల స్థాయి లో జరిగిన పోటీ పరీక్షలో బహుమతి ని గెలుపొందిన్నందుకు మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పట్టణంలో గత 14 సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు అందించిన సంస్థ బ్రిలియంట్ అని అన్నారు.కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ చేతుల మీదుగా విజేతకు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ పీఎస్ఎన్ శ్రీనివాస్, పాఠశాల ఎక్సమినేషన్ ఇన్‌చార్జి గరిడేపల్లి రమేష్,అంజయ్య నరేష్, ఉపేందర్, హసీనా తదితరులు పాల్గొన్నారు.



'వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు.బుధవారం పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో జనవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు.అనంతరం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వై లక్ష్మీనరసయ్య, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, అమృతారెడ్డి, విద్యాసాగర్, చిగురుపాటి. వరప్రసాద్ రావు , భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, గడ్డం. నరసయ్య, భిక్షం, శోభ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రముఖ చిత్ర కళాకారుడు కూరెళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన పాఠశాలలోని విద్యార్థులు రాష్ట్రస్థాయి డ్రాయింగ్ కాంపిటీషన్‌లో పాల్గొని ప్రథమ బహుమతులు సాధించిన మోక్షిత, శ్యామ్‌కుమార్, అయాన్‌లకు ఆయన మెమోంటోలు, సర్టిఫికెట్లతోపాటు నగదును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ, రేణుక, గీత, అర్చన, జగదీశ్వరి, కవిత, స్రవంతి, చంద్రమౌళి పాల్గొన్నారు.

వంట గ్యాస్ సిలిండర్ల కొరత నివారించాలి

నవతెలంగాణ-గుండాల



వంట గ్యాస్ సిలిండర్ల కొరత నివారించాలని కోరుతూ సీపీఐ(ఎం) మోత్కూరు మండల కమిటీ అధ్వర్యంలో తహశీల్దార్ రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ గత నెల రోజులుగా వంట గ్యాస్ సిలిండర్ల కొరతతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డెలివరీ చార్జీల నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టం వచ్చిన రీతిగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల వినియోగ దారులతో గోదాం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, కొంపల్లి ముత్తమ్మ పాల్గొన్నారు.

కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

- సీఐటీయూ ఆల్ఇండియా జనరల్ సెక్రెటరీ తపన్ సేన్

నవతెలంగాణ-భువనగిరి



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ, కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలో జరుగుతున్న సీఐటీయూ ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాలకు బయలుదేరుతూ మార్గమధ్యలో విశ్రాంతి కోసం భువనగిరిలోని న్యూ వివేరా హెటల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు ఆల్ ఇండియా నాయకత్వానికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుంది తప్ప పేదలు, కార్మికులు రైతులు, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలపై ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ,సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం) రైతు సంఘాల అధ్వర్యంలో జరిగే దేశ వ్యాప్త నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి తో పాటు ఆల్ ఇండియా సెక్రటరీలు ఎరమాలం కరీమ్ ,ఏ ఆర్ సింధు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్ లకు జిల్లా నాయకత్వం ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , యస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు సిఐటియు నాయకులు యాదగిరి పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు డిప్యూటీ సీఎంకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మహాశివ రాత్రి సందర్భంగా భువనగిరి మండలం వడాయిగూడెం శివాలయంలో నిర్వహించే ఉత్సవాలకు రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లును ఆలయం చైర్మెన్ రాసాల నర్సింహ్మా బుదవారం ఆహ్వానించారు. హైదరాబాద్ లోని బేగంపేటలో గల ప్రజాభవన్ కు వెళ్లి డిప్యూటి సీఎంను కలిశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మినర్సింహ్మా స్వామి వారి కండువాను మెడలో కప్పి అభిషేకం లడ్డును అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు వడాయిగూడెంలో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, శివరాత్రి రోజున కన్నుల పండువగా నిర్వహించే శివ పార్వతుల కళ్యాణంలో పాల్గొనాలని కోరారు.

గ్రామపంచాయతీకి ఫర్నిచర్ బహూకరణ



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన రంగా రవీందర్-లక్ష్మిల కుమారుడు రంగా హరీష్ కుమార్ దక్షిణాఫ్రికాలోని జోనస్‌బర్గ్‌కు 2007లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా వెళ్లారు. అక్కడి ప్రభుత్వ రంగసంస్థలో కన్సల్టెంట్ గా పని చేస్తు స్థిరపడ్డారు. పుట్టిన ఊరుకు ఏదైనా చేయాలన్న సంకల్పంతో రామన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయానికి లక్ష రూపాయల విలువైన ఫర్నిచర్‌ను బహుకరించారు. దక్షిణాఫ్రికాలో తెలుగు ప్రజలు చేపట్టే ఏ సేవా కార్యక్రమంలోనైనా హరీష్-తేజస్వి తప్పనిసరిగా పాల్గొంటూ సహకరిస్తూ ఉన్నారు. సంపాదించిన దాంట్లో కొంతైనా పుట్టిన ఊరు కోసం సహాయపడాలని తన నాన్న రంగా రవీందర్ ఎప్పుడు చెబుతూ ఉంటారని, మా తాత, నానమ్మ రంగా వెంకయ్య-ఈశ్వరమ్మ జ్ఞాపకార్థం సంఘహితమైన కార్యక్రమాలు చేయడానికి మా కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్ణయించుకున్నానని తెలిపారు. దక్షిణాఫ్రికాలో అపార అవకాశాలు ఉన్నాయని, తపనతో కృషి చేస్తే, అక్కడ ఉద్యోగ అవకాశాలు, వ్యాపారాన్ని విస్తరించుకోవచ్చునని తెలిపారు.

సీఐని సన్మానించిన ఎస్సైలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ రూరల్ సీఐగా వచ్చిన ఏ.రాములను సబ్ ఇన్స్పెక్టర్లు బుధవారం ఘనంగా సన్మానించారు. సిఐ ఏ.రాములు సబ్ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ శాంతిభద్రతలో, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం, భూదాన్ పోచంపల్లి మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు రాఘవేందర్, డి.సురేష్, రైటర్ రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

'దివీస్ సహాయ సహకారాలు మరువలేనివి'



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ పాఠశాలకు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బంగారిగడ్డలోని ప్రాథమికోన్నత పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి అన్నారు. బుధవారం దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జయంత్‌కుమార్ 359 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీచేశారు. అనంతరం స్కూల్ బ్యాగులు, పాదరక్షలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండెపోటుతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని సర్వేలో గ్రామపంచాయతీ పరిధిలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కట్టెల గాలయ్య మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. బుధవారం సీఐటీయూ మండల కమిటీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద గాలయ్య కుటుంబానికి ప్రభుత్వం తగిన ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు మండల అధ్యక్షులు కొంగరి మారయ్య ప్రభుత్వాన్ని కోరారు. తక్షణ సాయం కింద రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కత్తుల గాలయ్య, రాచకొండ నరసింహ, రొమ్ముల గాలయ్య పగిళ్ల పరమేష్, సుక్క నరసింహ, పంది లింగస్వామి తదితరులు ఉన్నారు.

గాంధీ పార్కు భూమిని పరిరక్షించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్కు భూమిని పరిరక్షించాలని, పాత హద్దుల ప్రకారమే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ బుధవారం బీజేపీ పట్టణ కమిటీ, శివాజీ యూత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మెన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేశ్‌గౌడ్, శివాజీ యూత్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు అన్నమోని గోవిందరాజు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఉబ్బు బుచ్చయ్య, వెల్లంకి పాండుగౌడ్, రాజపేట అశోక్, కాసుల వెంకటేశం, ఉడుగు యాదయ్య, బడుగు కృష్ణ, తొర్పునూరి రవి, వరగంటి రాజేందర్, పల్చం శ్రీను, కొక్కు శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి పరిశీలించారు. ఉపాధి హామీ పనులలో కూలీలు చేస్తున్న పనులను పరిశీలించారు. వారి హాజరు పట్టికను పరిశీలించి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. 117 మంది హాజరైనట్లు, వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

హైలెవెల్ వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం కాట్రేవు గ్రామంలో రూ.1.18 కోట్ల నిధులతో నిర్మించిన కాట్రేవు-మల్లారెడ్డిగూడెం హైలెవెల్ వంతెనను బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రూ. 50లక్షల నిధులతో గొర్రెల మార్కెట్ షెడ్డును ప్రారంభించారు. ఎల్లంబాయి, కైతాపురం గ్రామపంచాయతీల కార్యాలయ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపీపీ, జడ్పిటిసి తాడూరి వెంకట్ రెడ్డి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి సర్పంచులు బచ్చ రామకృష్ణ, గుర్రం కొండయ్య, గుడ్డేటి యాదయ్య చౌటుప్పల్ బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి బోయ దేవేందర్ సుర్వి నరసింహ గౌడ్ ఉపసర్పంచ్ బోయ యాదయ్య నాయకులు మునగాల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ని కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామానికి చెందిన చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నరసింహారెడ్డి మంగళవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నరసింహారెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ నూతన సబ్ కోర్టు,సివిల్ కోర్టుకు నూతన బిల్డింగ్ తదితర మౌలిక సదుపాయాల గురించి అడిషనల్ అడ్వకేట్ ఆఫ్ జనరల్ రజనీకాంత్ రెడ్డిని కలిసి చర్చించానని వాకిటి నరసింహారెడ్డి తెలిపారు

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య



నవతెలంగాణ-రామన్నపేట

కార్మిక, రైతు, కూలీ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక లేబర్ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేసి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అవలంబించే కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ దేశవ్యాప్తంగా పోరాట కార్యాచరణ రూపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు గాదె నరేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు నకిరేకంటి రాము, రాసాల రమేష్, పుట్టల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో.. ప్రమాద నివారణ చర్యలు

నవతెలంగాణ-తుర్కపల్లి



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ముల్కలపల్లి-సంగ్య తాండ మధ్యలోని కెనాల్ వద్ద ఉన్న ప్రమాదకరమైన మూలమలుపును మంగళవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. అధికారులతో మాట్లాడి తాత్కాలికంగా ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోమని కోరగా బుధవారం అధికారులు మూలమలుపు వద్ద వైట్ స్పీడ్ బ్రేకర్స్, భారీ గేట్స్, రేడియం స్టికర్స్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే స్పందించి వెంటనే చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డాక్టర్ కూరెళ్లను సన్మానించిన బీఎస్పీ



నవతెలంగాణ-రామన్నపేట

భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విషిష్ఠ సేవలను గుర్తించి డా. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా బుధవారం వెల్లంకి గ్రామంలో బిఎస్పి ఆధ్వర్యంలో డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య ను బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి ప్రియదర్శిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, రామన్నపేట మండల ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత, కొంగరి రాజా లింగం, మేడి నవీన్, కూరెళ్ల వ్యక్తిగత సహాయకులు తాటిపాముల స్వామి, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8న ఓటర్ల తుది జాబితా విడుదల

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగె

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫిబ్రవరి 8 వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ఆయన జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. బుధవారం నాడు ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 అంశాలపై చర్చిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 ప్రకారం తేది 01-01-2024 అర్హత తేదీగా నిర్ణయిస్తూ షెడ్యూలు విడుదల చేశారని, దాని ప్రకారం పోలింగ్ బూతుల హేతుబద్దీకరణ, ఓటర్ల జాబితాలో ఉన్న వ్యత్యాసాలను గత డిసెంబరు 20 నుండి జనవరి 5 వరకు చేపట్టడం జరిగిందని, జనవరి 6 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 6 వ తేదీ ఓటరు నమోదుకు ఫారం 18 దాఖలు చేయడానికి చివరి తేదీ అని, ఫిబ్రవరి 24 తేదీ నాడు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, అందుకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 24 నుండి మార్చి 14 వ తేదీ వరకు చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం, వచ్చే ఏప్రిల్ 4 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మార్పులు, చేర్పులకు వెబ్‌సైట్ http://ceotserms2.telangana.gov.in/mlc/form18.aspx లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కే వెంకట్ రెడ్డి (కాంగ్రెస్), ముల్తానీ షా (కాంగ్రెస్), బట్టు రామచంద్రయ్య (బీఎస్పీ), అనురాధ (సిపిఎం), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

భువనగిరి బరిలో తీన్మార్ మల్లన్న !

- అధిష్టానం అవకాశమిస్తే భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా
- కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి నియోజకవర్గం పార్లమెంటు స్థానంలో పోటీకి కాంగ్రెస్ అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తే గెలిచి సోనియమ్మ రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం హైదరాబాదులోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా హస్తానికి అనుకూల పవనాలున్నాయి. భువనగిరి లోక్ సభ పార్లమెంట్ పరిధిలో మాస్ ఫాలోయింగ్ ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. అందువల్ల కాంగ్రెస్ అధిష్టానం ఈసారి తనకు పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తుందనే గట్టి విశ్వాసంతో ఉన్నానని తెలిపారు. ప్రజా సమస్యలు, గత బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేశాన్నారు. మున్ముందు బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేసేందుకు ఒక బాధ్యతాయుతమైన పదవి ఉంటే బాగుంటుందని తెలిపారు. హైకమాండ్ భువనగిరి టికెట్ ఇస్తే.. భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

స్టాఫ్‌నర్సు ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు అన్యాయం

- సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసిన వికలాంగ అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి
- ఎన్‌పీఆర్‌డి జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామకల్లో వికలాంగులకు మొండి చెయ్యి చూపిందని, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు మోసం చేస్తుందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పేర్కొంది. బుధవారం అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి మహిళా అధ్యక్షురాలు కొత్త లలిత ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ అస్పత్రులు, గురుకుల విద్యాలయాలు, వివిధ ప్రభుత్వ సంస్థల్లో 7094 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ కోసం రాతపరీక్ష నిర్వహించారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న స్టాఫ్ నర్సు పోస్టుల్లో వికలాంగులతో భర్తీ చేయడం లేదు.ప్రభుత్వం భర్తీ చేస్తున్న 7094 పోస్టుల్లో 4శాతంప్రకారం 283 పోస్టులు వికలాంగులతో భర్తీ చేయాలి. 138 పోస్టులు శారీరక వికలాంగులు లేరనే కారణంతో భర్తీ చేయడం లేదన్నారు.

సీఎంఆర్ బియ్యం సేకరణ పూర్తి కావడం పట్ల హర్షం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో వానాకాలం 2022-23కు సంబంధించిన సీయంఆర్ బియ్యం సేకరణ పూర్తి కావడంపట్ల అదనపు కలెక్టర్ ఎ భాస్కర్ రావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సిబ్బంది, ఎఫ్సీఐ సిబ్బంది, జిల్లా రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం 2022-23లో జిల్లాలో 44 మంది మిల్లర్లకు 2,85,217 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపించామని, అందులో 43 మంది మిల్లర్లు వంద శాతం బియ్యాన్ని అందించి జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించారని తెలిపారు. అదే విధంగా గుండాల మండలంలోని లక్ష్మీ నారాయణ రెడ్డి బిన్నీ రైస్ మిల్, అనంతారం వారి నుండి రెవెన్యూ రికవరీ చట్టం పరిధిలో సొమ్మును రాబట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకొన్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. యాసంగి బియ్యం సేకరణ 42 శాతం పూర్తి అయ్యిందని, త్వరగా మిగిలిన బియ్యాన్ని అందించి, బియ్యం సేకరణలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉండేలా కృషిచేయాలని జిల్లా రైస్ మిల్లర్లకు, అధికార యంత్రాంగానికి ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎఫ్.సీఐ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్, జిల్లా పౌర సరఫరాల అధికారి యం శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ యం గోపికృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఆత్మీయ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలం వడాయిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామపంచాయతీ పాలకవర్గం కాలపరిమితి ముగుస్తున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్‌ల ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులను, కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మనీష్ గౌడ్ మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి, తనకు సహకరించిన సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గడిచిన 5 ఏండ్లలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనీష్ గౌడ్, టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, ఉప సర్పంచ్ నీల పోశెట్టి, వార్డు సభ్యులు బబ్బూరి సాగర్, పబ్బాల మాధవి, శెట్టి సంతోష, పబ్బాల రమేష్, కోట పోచయ్య, కోఆప్షన్ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్, ఎశబోయిన లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆమని గ్రామ సిబ్బంది పాల్గొనడం జరిగింది. గ్రామాభివృద్ధికి సహకరించిన దాతలు స్వర్గీయ గుండు బిక్షపతి గౌడ్ జ్ఞాపకార్థం 15 లక్షలతో స్వాగత ద్వారం నిర్మాణం, నాలుగు లక్షలతో బబ్బూరి సురేష్ గౌడ్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఫ్లోరింగ్ నిర్మాణ పనులు, జక్కుల చంద్రయ్య యాదవ్ తెలంగాణ తల్లి విగ్రహ దాత, కళ్లెం కృష్ణ గౌడ్ స్మశాన వాటికలో పరమశివుని విగ్రహం, స్వర్గీయ గుండు యాదగిరి గౌడ్ జ్ఞాపకార్థం 7 లక్షల రూపాయలతో దర్గా నిర్మాణం, ముద్దసాని వెంకటేష్ గౌడ్ తన తండ్రి గారైన స్వర్గీయ సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం మహాత్మా గాంధీ విగ్రహం, బబ్బూరి పోశెట్టి గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న ఇలా అభివృద్ధి పదంలో ముందుకు వచ్చిన దాతలకు గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ తరవున అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

'మతి తప్పి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు'

నవతెలంగాణ-నకిరేకల్



అధికారాన్ని కోల్పోవడంతో బీఆర్ఎస్ నాయకులు మతి తప్పి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డైద రవీందర్ విమర్శించారు బుధవారం నకిరేకల్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు అధికారం లేకుండా వంద రోజులు కూడా ఉండలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇచ్చి అధికారాన్ని కట్టబెడితే జీర్ణించుకోలేని ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారన్నారు. నిత్యం ప్రజా శ్రేయస్సు కోరుకునే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి పై చేసిన విమర్శలను వెనక్కి తీసుకోవాలని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు యూసుఫ్, సతీష్ పాల్గొన్నారు.

చింతపల్లి ఎస్సైగా బి.యాదయ్య

నవతెలంగాణ-చింతపల్లి



ఎస్ఐ సతీష్ రెడ్డి సస్పెన్షన్ అయిన తర్వాత కొన్ని రోజుల నుండి పోలీస్ స్టేషన్ లోకి ఎస్సై లేకపోవడంతో, రాచకొండ కమిషన్ రేట్ బి.యాదయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని, పోలీస్ స్టేషన్లో ఎలాంటి పైరవీరులు జరగబోదని, నేరుగా స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

రేపటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన

- ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్?

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గం కాలవ్యవధి నేటితో ఐదేండ్లు పూర్తి చేసుకుని రేపటి నుంచి ప్రత్యేక అధికారులతో పాలన సాగించేందుకు జిల్లాలో పంచాయతీరాజ్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా రు. ఐదు సంవత్సరాల కాలవ్యవధి పూర్తి కాకముందే రెండు నెలల ముందస్తుగా ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన రిజర్వేషన్లను మార్పులు చేస్తూ నూతనంగా రిజర్వేషన్లను తీసుకొచ్చి ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఎన్నికలను వాయిదా వేసినట్లు తెలుస్తోంది.గ్రా మపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసినప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయలేదు. నల్లగొండ జిల్లాలో 31 మండలాల్లో 844 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. నార్కట్ పల్లి మండలం లో మొత్తం 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో లో 19 గ్రామ పంచాయతీలు ఉండగా నూతనంగా 10 గ్రామ పంచాయతీలను ఆవాస గ్రామాలను వేరు చేసి పంచాయతీ లను ఏర్పాటు చేశారు.



రేపటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన గ్రామాల్లో గ్రామపంచాయతీ పాలకవర్గం కాల పరిమితి నేటితో ముగుస్తుండడంతో రేపటి నుంచి గ్రామ పంచాయతీలకు మండలంలో పనిచేసే గెజిటెడ్ అధికారులు , మండల స్థాయి అధికారులకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమించేందుకు ఇప్పటికే మండల స్థాయి అధికారులు జాబితాలను సిద్ధం చేసి జిల్లా స్థాయి పంచాయతీ అధికారికి సమర్పించారు. మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీకి తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ లలో ఒకరిని ప్రత్యేక అధికారిగా కొనసాగే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు . మేజర్ గ్రామ పంచాయతీలకు గెజిటెడ్ అధికారులను, ఇతర గ్రామ పంచాయతీలకు మండల స్థాయిలో ఉన్న అధికారులతో గ్రామపంచాయతీ ఎలక్షన్ జరిగే వరకూ పాలన సాగించే విధంగా కసరత్తు మొదలుపెట్టారు.

ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్?

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన పంచాయతీ ప్రత్యేక పాలనలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి పూర్తిస్థాయిలో బాధ్యత వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిసింది. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి పంచాయతీ కార్యదర్శి జాయింట్ చెక్ పవర్ ఇచ్చి మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలిసింది. గ్రామపంచాయతీ సిబ్బందికి, జీతాలు చెల్లించడం మౌలిక వసతులు ఏర్పాటుకు అయ్యే ఖర్చులను ఇకపై ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శిలు పర్యవేక్షించాల్సింది. పూర్తిస్థాయిలో వీరి బాధ్యతతో గ్రామ పాలన కొనసాగే విధంగా చర్యలు చేపడుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

బామ్మర్ది హత్య కేసులో బావకు జీవిత ఖైదు, జరినామా

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

బామ్మర్దిని హత్య చేసిన కేసులో బావకు నల్గొండ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు జీవిత ఖైదుతో పాటు రూ. 1000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించడంలో విఫలమైతే 4 నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. బుధవారం ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. 25 మే -2017న పీఏ పల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన మృతుడు అడ్ల అంజయ్య తండ్రి అడ్ల మారయ్య గుడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేశారు. మారయ్య కుమార్తె ముత్యాలమ్మ వివాహం 20 ఏండ్ల క్రితం తిరుమలగిరి గ్రామానికి చెందిన సీతా ముత్యాలుతో జరిగింది. భార్యాభర్తల మధ్య గొడవలు ఏర్పడి కుమార్తె తల్లి ఇంటి వద్ద జీవనం సాగిస్తోంది. దీంతో పలు మార్లు పంచాయితీ పెట్టగా ఫలితం లేక పోవటంతో తమ మామ మారయ్య, బావమర్దిఅంజయ్యలు ఈ గొడవలకు కారణమని వారిపై కక్ష పెంచుకొన్న సీత ముత్యాలు మామ, బావమర్దిని అంతమొందిచాలని నిర్ణయించుకున్నాడు. 24-మే-2017న రాత్రి గొర్రెల షెడ్డు ముందు నిద్రిస్తుండగా బావమర్ది అంజయ్యను గొడ్డలితో నరికి హత్య చేశాడు. తండ్రి మారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు సీతా ముత్యాలు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరం సరైన ఆధారాలను పోలీసులు కోర్టుకు సమర్పించారు. బుధవారం విచారణ అనంతరం నిందితుడికి జీవిత ఖైదు, జరినామ విధించారుస. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుడికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, సీఐ కె. శివరాంరెడ్డి, ప్రస్తుత ఎస్ఐ ఎ. రంజిత్ రెడ్డి, పీపీ నందనపల్లి శ్రీనివాస్, పీసీలు శంకర్ రాజు, సీడీఓ వి.వెంకటేశ్వర్లు, పి. నరేందర్, ఎన్.మల్లికార్జున్‌లను ఎస్పీ అభినందిచారు.

జాన్‌పహాడ్ దర్గాపై నిజమైన హక్కుదారులమైన తమపై తీవ్ర వివక్ష

- వక్ఫ్‌బోర్డు కాంట్రాక్టును నిలిపివేసేలా కోర్టు ఆర్డర్ ఇచ్చింది.
- కోర్టు తీర్పును గౌరవించకుండా దర్గాలో మీకు పని లేదంటున్న వక్ఫ్‌బోర్డు అధికారులు
- దర్గా ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న వక్ఫ్ బోర్డు అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

400 ఏండ్లుగా జాన్‌పహాడ్ దర్గాకు మా తాత ముత్తాతలు సంప్రదాయ బద్దంగా ముతా వలీలుగా వ్యవహరించారని, 1989 లో వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకున్న తర్వాత తమను దర్గాలోకి రానివ్వడం లేదని, ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చినప్పటికి వక్ఫ్ బోర్డు అధికారులు ముతావళిలుగా హక్కులు కల్పించడం లేదని జాన్‌పహాడ్ దర్గా హక్కుదారులు హైమద్ హుస్సేన్, గులాం రసూల్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం స్థానిక వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం వక్ఫ్‌బోర్డు అధికారులు, ముజవరులుగా చెప్పుకుంటున్న వారు దర్గా ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు.దర్గాలో తాయత్తులో కట్టడం, దట్టిల్లు కట్టడం, ,కందూరులు చేస్తే డబ్బులు వసూలు చేస్తూ భక్తులను నిలువునా దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం పేకాట ఆడుతూ పట్టుబడి దర్గా ప్రతిష్టతకు భంగం కలిగించారని ఆవేదన వ్యక్తంచేశారు.కోర్టు తమను హక్కులుదారులుగా గుర్తించాలని తీర్పు ఇచ్చినప్పటికీ హక్కులు ఇవ్వకుండా కనీసం దర్గాలో సైదన్నను దర్శించుకునే అదృష్టం కూడా కల్పించడం లేదన్నారు. దర్గాలో మీతో పనిలేదని, ఏదైనా ఉంటే కోర్టులో చూసుకోమని చెబితే తాము కోర్టుకు వెళ్ళామని కోర్టు కూడా మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా వక్ఫ్ బోర్డు అధికారులు దర్గాకు రానివ్వడం లేదన్నారు. ఇటీవల దర్గాలో నిర్వహించే వివిధ రకాల వసూళ్లకు టెండర్లు పిలవడం జరిగిందని, తాము ఆ టెండర్ల పిలవడంపై కోర్టుకు వెళ్లామని కోర్టు టెండర్లను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు టెండర్లు ఖరారు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని, తమను దర్గాలో హక్కుదారులుగా గుర్తించాలని కోరారు.జాన్‌పహాడ్ దర్గా వద్ద వక్ఫ్‌బోర్డు కాంట్రాక్ట్‌ను నిలిపివేయమని కోర్టును ఆశ్రయిస్తే నిలిపివేయమని స్టేఆర్డర్ ఇచ్చిందని తెలిపారు.ఈ సమావేశంలో దర్గా హక్కుదారులు హన్నన్, హుస్సేన్, సాలార్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పాలనే కాంగ్రెస్ లక్ష్యం

- జూన్ వరకు ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువలను పూర్తి చేస్తాం
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రజా సంక్షేమ పాలనే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని గోపులాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువ పనులను జూన్ వరకు పూర్తి చేసి సాగు తాగునీరు అందజేస్తామని పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 90 శాతం పనులు పూర్తి చేశారని,గత ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఎన్నికలో ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారంటీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. అనంతరం సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగియనుండటంతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండాగోని యాదగిరి గౌడ్, గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏ ఈ పాల మోహన్, మా జీ జెడ్పిటిసి దూదిమెట్ల దూదిమెట్ల సత్తయ్య ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, గ్రామ ఉపసర్పంచ్ యాట సైదులు, నాయకులు పుల్లెంల అచ్చాలు, సత్తయ్య జేరి పోతుల భరత్ , బింగి మహేశ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడేలా వార్తలు రాయాలి

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమని, సమాజానికి ఉపయోగపడేలా వార్తలు రాయాలనినాగార్జున సాగర్ ఎంఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దవూర మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలి లింగారెడ్డి, గౌరవ అధ్యక్షులు మూల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ లో జయవీర్ రెడ్డి నివాసం లో జిల్లా నాయకులు యడవెల్లి దిలీప్ రెడ్డి, గడ్డం పల్లివినయ్ రెడ్డిలను శాలువాతో జర్నలిస్టులు ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు జర్నలిస్టులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. నిజాలు నిర్భయంగా రాసినప్పుడే జర్నలిస్టుల కష్టానికి నిజమైన ఫలితం ఉంటుందన్నారు. గతంలో వార్తల కోసం కష్టపడ్డారని ప్రసుత్తం కొంత మార్పు వచ్చిందని తెలిపారు. వాట్సాప్ ద్వారా చక్కర్లు కొట్టే న్యూస్‌తో పత్రికా రంగానికి విలువ తగ్గిపోతుందని వాపోయారు నిజాలను నిర్భయంగా రాసే సత్తా ఒక జర్నస్టులకే ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కూన్ రెడ్డి రాంరెడ్డి, పగిళ్ల విద్యాసాగర్, ఇరుమాది మోహన్ రెడ్డి,రమావత్ శోభన్ బాబు, సలికంటి వేంకటయ్య, మురళి పాల్గొన్నారు.

దివిస్ కంపెనీ ఆధ్వర్యంలో కోర్టులో మంచినీటి సదుపాయం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు కార్యదర్శి ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య వారి ప్రోత్సాహముతో భువనగిరి బార్ అసోసియేషన్ వారు కోర్టులో రోజు దాదాపుగా అనేక మంది కక్షిదారులు తమ కేసులలో హాజరు అవుతున్నందున వారికి ఇప్పుడు ఉన్న మంచినీటి సదుపాయం సరిపోని కారణమున చౌటుప్పల్ లోని దీవిస్ కంపని వారిని మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని బార్ అసోసియేషన్ కోరినందున దీవిస్ కంపని వారు దానికి సమ్మతించి కోర్టు ఆవరణలో గంటకు 1000 లీటర్ల కెపాసిటితో ఆర్. ఒ ఫిల్టర్ మంచి నీటి సదుపాయాన్ని కల్పించటానికి అంగీకరించి బుధవారం కోర్టు ఆవరణలో భూమిపూజను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి సి. హెచ్. రాజశేఖర్ రెడ్డి, దివిస్ మేనేజర్ కిషోర్ కుమార్ మరియు శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ దాహర్తిని తీర్చడం ఒక గొప్ప సేవ అని తెలిపారు.

రెడ్లకుంట గ్రామాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాదరూరల్



రెడ్లకుంట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తం పద్మావ రెడ్డి అన్నారు. బుధవారం మండలపరిధిలోని రెడ్లకుంట గ్రామంలో చర్చిని ప్రారంభించి ఆమె మాట్లాడారు.నా గెలుపుకు కృషి చేసిన గ్రామస్తులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. చర్చి కట్టడానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెల ప్రసాద్‌ను అభినందించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఈర్ల సీతారామరెడ్డి, మాజీ సర్పంచ్ మరియమ్మ నాగలక్ష్మి, విజయలక్ష్మి, సైదమ్మ, జ్యోతి కుటుంబ సభ్యులు, యశోద, శ్రీను,జాను, రామారావు,పాస్టర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై నర్రా అంతిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నర్రా అంతిరెడ్డికి కాంగ్రెస్ యువజన నాయ కులు బింగి మహేష్ యాదవ్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. నార్కట్‌పల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడంపట్ల అభినందనలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతలను పర్యవేక్షించి, అసాంఘిక కార్యకలాపాల పట్ల కఠినంగా వ్యవహ రించాలని ఆయన సూచించారు. యువత చెడు మార్గంలో పోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు.

పెండింగ్ చలాన్ల గడువు పెంపు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

వాహనాల పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చౌటుప్పల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు తెలిపారు. గతంలో విధించిన గడువు ఇవాల్టితో ముగియడంతో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. డిసెంబర్ 25 వరకు ఉన్న పెండింగ్ చలాన్లపై మాత్రమే రాయితీ వర్తిస్తుంది. బైక్, ఆటోలపై 80%, ఆర్టీసీ బస్సులకు 90% ఇతర వాహనాలకు 60 శాతం డిస్కౌంట్ వర్తిస్తుందని తెలిపారు.ఈ అవకాశాన్ని వాహనాల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్స్పెక్టర్ సైదులు విలేకరులకు తెలిపారు.

మొదలైన రాజకీయ రగడ

- ఆత్మీయ సమ్మేళనంలో బహిర్గతమైన విభేదాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండల సర్పంచుల వీడ్కోలు ఆత్మీయ సమ్మేళనం మండల పరిషత్ ఆవరణలో నిర్వహించ రాదని అధికార పార్టీ ఓ ప్రజాప్రతినిధి జోక్యం, పంచాయతీ భవనాల శిలాఫలకాల ధ్వంసంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ రగడ ఆరంభమైంది. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రైతు వేదికలో సర్పంచుల వీడ్కోలు కార్యక్రమం బుధవారం నిర్వహించాలని నిర్ణయించగా మండల పరిషత్ ఆవరణలోనె నిర్వహించరాదనీ ప్రజాప్రతినిధి ఆదేశించారని తెలిసింది. దీంతో తాను ఎంపిపిగా ఉన్నానని పరిషత్ హాలులో నిర్వహించుకుంటామని బిఆర్ఎస్ నేత నూకల సరళ హన్మంతరెడ్డి పట్టు బట్టి నర్వహించారు. మిర్యాలగూడ మండలంలో46 గ్రామపంచాయతీలలో మెజారిటీ సర్పంచులు బిఆర్ఎస్ వారే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకీ చెందిన నలుగురు సర్పంచులు వీడ్కోలు కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని చింతపల్లి, హట్యాతండా, తక్కెళ్లపాడు గ్రామపంచాయతీ భవనాలను ఎంపిపి సరళ హనుమంతరెడ్డి, జడ్పిటిసి తిప్పన విజయసింహారెడ్డిలు మంగళవారం ప్రారంభించగా శిలా ఫలకాలను కాంగ్రెస్ వారు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం మీద మిర్యాలగూడ మండలంలో రాజకీయ వేడి రాజుకుంది.

జర్నలిస్టులకు ప్లాట్లు కేటాయించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 113,114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఎంతో కాలంగా చౌటుప్పల్ పట్టణ మరియు మండలంలో జర్నలిజం నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న పాత్రికేయులకు స్థలాలను కేటాయించాలని బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి 113,114 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమికి సంబంధించి అధికారులు గత కొన్ని రోజులుగా సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారని అందులో ఎంతవరకు ప్రభుత్వ భూమిని అధికారులు వెలికి తీస్తారో చూసి వాటిలో పాత్రికేయులకు స్థలాలు కేటాయించేలా చూస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎర్రసాని సతీష్ కుమార్,కనకమోని శ్రీనివాస్,బోదుల నరేష్, కొత్తోజు కుమార్,తొర్పునూరి సాయిలు,పిసాటి నాగరాజు రెడ్డి,అశోక్,రవి,తొర్పునూరి మల్లేష్, ఊదరి శంకర్,కరంటోతు లింగనాయక్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవదాయశాఖ మంత్రిని కలిసిన గుట్ట అర్చక, 4వ తరగతి ఉద్యోగులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పనిచేసే పలువరు మినిస్ట్రియల్, అర్చక, నాల్గవ తరగతి ఉద్యోగులు బుధవారం సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను మంత్రి గారికి అందించారు. దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు చేపడుతున్న చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

రూ.4లక్షల ప్రమాద బీమా చెక్కులు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ఎస్ నాయకులు, చిట్యాల గ్రామ సర్పంచ్ బొమ్మరబోయిన నాగెంద్రమ్మ భర్త బొమ్మరబోయిన రామారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బీఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కు రూ.2 లక్షల బుధవారం మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అందజేశారు. అనంతరం దామరచర్ల మండల కేంద్రానికి చెందిన బైరం నరేష్ విద్యుద్ఘాతంతో మరణించగా వారి కుటుంబీకులకు రూ.2 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్‌కుందూరు వీరకోటిరెడ్డి , నల్లగొండ జిల్లా మాజీ రైతు బందు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పట్టణ ఉపాఅధ్యక్షులు గిరి పాల్గొన్నారు.

సర్పంచ్ నల్ల యాదయ్యకు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ టౌన్ సర్పంచ్ గా ఐదేండ్లు పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు గాను బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పలువురు సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మర్రిగూడ టౌన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినందుకు ఆయనను అభినందించి,రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను చేపట్టి తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యూసఫ్,చెరుకు శ్రీరామ్ గౌడ్,పందుల రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వివాహిత మృతి

నవతెలంగాణ-నల్గొండటౌన్

రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారీ వివాహిత రైలు కింద పడి మృతి చెందిన సంఘటన బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వే పోలీస్ స్టేషన్లో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన పిల్లల మర్రి ధనలక్ష్మి(60) తన భర్త వెంకన్నతో ఒరిస్సా పర్యటన ముగించుకొని మంగళవారం తిరుగు ప్రయాణంలో వైజాగ్ లో విశాఖ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఎక్కారు. బుధవారం ఉదయం ఆ ట్రైన్ నల్గొండ రైల్వే స్టేషన్ కు చేరుకుంది. దీంతో ధనలక్ష్మి ట్రైన్ దిగుతుండగా ఒక్కసారిగా రైలు ముందుకు వెళ్లడంతో ఆమె కాలుజారి రైలు కింద పడింది. దీంతో ఆమెపై రైలు వెళ్లడంతో ధనలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. దీంతో రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రేషన్ బియ్యం దారి మళ్లిస్తే చర్యలు

- ఆర్డీవో కృష్ణయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

రేషన్ బియ్యం పక్కదారి మళ్లిస్తే డీలర్లపై చర్యలు తప్పవని ఆర్డీవో సీహెచ్.కృష్ణయ్య హెచ్చరించారు.బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రేషన్‌డీలర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతినెలా రేషన్ బియ్యం గడువులోపు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సూచించారు. లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.కార్డుదారుల నుండి వేలి ముద్రలు వేయించుకుని వారికి డబ్బులిచ్చి కొనుగోలు చేసిన, అక్రమంగా బియ్యం వ్యాపారం చేసిన డీలర్లకు షోకాజ్ నోటీసులివ్వడంతో పాటు సస్పెండ్ చేస్తామని, డీలర్‌షిప్ తొలగిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సూర్యాపేట తహసీల్దార్ పి.శ్యామ్‌సుందర్‌రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి డీటీసీఎస్ అధికారులు, రేషన్ డీలర్ అసోషియేషన్ సభ్యులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో భూక్యా శ్రీనివాస్ సేవలు అభినందనీయం

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్

నవతెలంగాణ-కోదాడరూరల్



మున్సిపాలిటీలో భూక్య శ్రీను సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని రెవెన్యూ విభాగంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ భూక్యా శ్రీను పదవి విరమణ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని శాలువా, బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 సంవత్సరాలు పదవి ఉండగా ముందే విరమణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రమేష్, ఆర్‌వో విజయేందర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, అకౌంటెంట్ ఆఫీసర్ శారద, హమీదు, సీనియర్ అసిస్టెంట్ డీ రామారావు, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.సోమయ్య సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, పారావీరయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వయం శక్తితో ఎదగాలి

నవతెలంగాణ-నకిరేకల్

నిరుద్యోగ యువత ఎవరిపై ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదగాలని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి పద్మ కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీ సత్యసాయి ఫంక్షన్ హాల్లో నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంప్లాయ్‌మెంట్ శాఖ నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి బ్యాగు, సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అమరేశ్వరి, ఏపీపీసీ ప్రతినిధి సయ్యద్ అబ్దుల్ ఖాదర్, జిల్లా సమన్వయ కర్త ఎర్ర శివరాజ్, రిసోర్స్ పర్సన్ వెంకట్, యాతాకుల సునిల్, జిల్లా శాంసన్ ఈదుల యాదగిరి, జానకి రాములు, ఆదిమల్ల సుధీర్ పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన భవన నిర్మాణ కార్మిక సంఘం, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వలిగొండ

మండల భవన నిర్మాణ కార్మిక సంఘం వలిగొండ కాంగ్రెస్ నాయకులు బుధవారం వేరువేరుగా ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు సింగారపు వెంకటేశం, మండల కార్యదర్శి రాధారపు మల్లేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు సుక్క రామచంద్రు, పట్టణ అధ్యక్షుడు మల్గా కుమార్,పట్టణ కార్యదర్శి పోలేపాక శంకర్,మండల నాయకులు పల్లెర్ల రాజు,చేగురి నగేష్, పల్లెర్ల లక్ష్మయ్య, పూలపాక జీడయ్య, శ్యామల సత్తయ్య, సింగారపు లక్ష్మయ్య, శ్యామల మల్లేశం, భవనిర్మాణ కార్మికులు కాంగ్రెస్ నాయకులు బత్తిని లింగయ్య కాసుల వెంకటేశం బొడిగ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చండూరు

ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు.బుధవారంమండల పరిధిలోని ధోని పాముల, జోగిగూడెం, ఇడికుడ, గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమ్మె నోటీసు ఇచ్చారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్నకార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలనికార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తయిన రైతాంగ,కార్మిక సంఘాల ప్రజా సమస్యలను పరిష్కరించలేదని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నాంపల్లి శంకర్, ముంత వెంకటేశ్వర్లు,దాసరి కృష్ణయ్య,వెంకటాచారి, నాగిళ్ల లక్ష్మయ్య, నారపాక యాదయ్య, బిక్షమయ్య, వెంకటయ్య, రమేష్,పుష్పలత,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు... ఆసక్తి చూపని పట్టభద్రులు

- అవగాహన, ప్రచారం చేయని అధికారులు
- ప్రభుత్వ తీరుతో పట్టభద్రుల్లో నిరాశ
- ఈనెల 6తో ముగియనున్న ఓటు నమోదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎన్నికల గాను ప్రభుత్వం ఓటు నమోదు కార్యక్రమం చేపట్టింది. రెండు రోజుల క్రితం ప్రారంభమైన ఓటు నమోదుకు పట్టభద్రులు ముందుకు రావడం లేదు. 2023 నవంబర్1 నాటికి మూడు సంవత్సరాలకు ముందుగా డిగ్రీ, తత్సమానమైన ఏదైనా డిగ్రీ పాస్ అయిన వారు ఓటు నమోదు చేసుకోవాలి. ఓటు నమోదు ఈనెల 6తో ముగియనుండడంతో పట్టభద్రులు పెద్దగా ఓటు నమోదు చేసుకోలేదన్నట్టు కనిపిస్తుంది. గతంలో ఓటు ఉన్నవారు కూడా కొత్తగా నమోదు చేసుకోవాలని అధికారులు చెబుతున్నప్పటికీ పట్టబద్రులు ఆసక్తి చూపించడం లేదు. గతంతో పోలిస్తే చాలా తక్కువగా ఓటు నమోదు అయినట్లు సమాచారం.

ప్రభుత్వ తీరుతో పట్టభద్రుల్లో నిరాశ

పట్టభద్రుల ఓటు నమోదుకు ప్రభుత్వ తీరు వారికి నిరాశ కలిగిస్తుంది. గతంలో ఓటు ఉన్నవారు కూడా కొత్తగా నమోదు చేసుకోవాలని, ఆన్లైన్లో ఓటు నమోదు చేసుకున్నట్లయితే ఒరిజినల్ సర్టిఫికెట్లు అధికారులకు చూపించాలని నిబంధన పెట్టారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు నేరుగా ఇంటికి వెళ్లి ధృవీకరణ పత్రాలను పరిశీలించాలి. కానీ రెవెన్యూ శాఖలో సరిపోను సిబ్బంది లేకపోవడంతో వచ్చిన దరఖాస్తులలో ఉన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి ధ్రువీకరణ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో నమోదైన ఓట్ల వివరాలు

జిల్లా.	గతంలో ఓట్లు	ప్రస్తుత ఓట్లు
నల్గొండ.	90,826	38,645
సూర్యపేట.	61,624	25,743
భువనగిరి.	38,367	17,777

పత్రాలు తీసుకువచ్చి చూపించాలని ఆదేశించడంతో పట్టభద్రుల్లో నిరాశ ఎదురవుతుంది. ఉద్యోగ అవకాశాలు లేక దొరికిన చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవన సాగించే పట్టభద్రులు



ధ్రువీకరణ పత్రాలు చూపించేందుకు ఒకరోజు పని మానాల్సి వస్తుంది. అదే ఆఫ్లైన్ అయితే ఫామ్ 18 నింపి ఆ దరఖాస్తు పదో తరగతి డిగ్రీ మెమోలు జిరాక్స్లు జత చేయడంతో పాటు ఆధార్ కార్డు ఓటర్ గుర్తింపు కార్డు జత చేయాల్సి ఉంటుంది. పైగా జిరాక్స్ పత్రాలపై అటెస్టెడ్ గెస్ట్ అధికారితో చేయించాలని నిబంధన పెట్టారు. దాంతో చాలావరకు పట్టబద్రులు ఇదంతా ఎవరు చేస్తారు లే....అని ఓటు నమోదు కోసం ముందుకు రావడం లేదు. ఇందులో ప్రధానంగా చాలామంది పట్టబద్రులకు ఓటు గుర్తింపు కార్డు లేకపోవడం. ఆ గుర్తింపు కార్డు సంఖ్య దొరకకపోవడం. గెజిటెడ్ అధికారి సంతకం కారణంగా ఓటు నమోదు చేసుకునేందుకు ఆసక్తి కనపరచడం లేదని తెలుస్తుంది.

అవగాహన కల్పించని అధికారులు

పట్టభద్రుల ఓటు నమోదు కోసం అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ఓటు నమోదు పెద్దగా కావడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభమైన నెలరోజులు అవుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రచారం చేయకపోవడంతో చాలామంది పట్టబదులకు ఓటు నమోదు పై అవగాహన లేక నమోదు చేసుకున్నందుకు ముందుకు రావడం లేదు ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రైవేటు కార్యాలయాలలో బల్కుగా ఓటర్లు ఉంటారు. వారందరి చేత ఓటు నమోదు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల ఓటు నమోదు కావడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి.

మిగిలింది 6 రోజులే.....

పట్టభద్రుల ఓటు నమోదుకు ఇంకా ఆ రోజులే సమయం మిగిలింది. గత ఓటర్ల జాబితాన్ని బట్టి చూస్తే అందులో 40 శాతం కూడా ఓటు నమోదు కాలేదు. ఈనెల 6తో ఓటు నమోదు గడువు ముగుస్తుంది. ఈనెల 24న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేస్తారు. ఆ రోజు నుంచి మార్చి 14 వరకు ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలను స్వీకరిస్తారు. మార్చి 19 వరకు అభ్యంతరాలను పరిశీలించి ఏప్రిల్ 4న ఓటర్ల తుది జాబితాను విడుదల చేస్తారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- పది ఫలితాల్లో సూర్యాపేటలోనే మొదటి స్థానంలో నిలవాలి
- అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

నవతెలంగాణ-పెన్పహాడ్



విద్యార్థులకు మెనూప్రకారం భోజనం అందించాలని అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అన్నారు.మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె మాట్లాడారు.దో తరగతి, ఇంటర్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులతో ఆమె ముచ్చటించి వారి ఆసక్తులను అడిగి తెలుసుకున్నారు. పది ఫలితాలలో సూర్యాపేటలోనే మొదటి స్థానంలో నిలవాలన్నారు. కరెంటు బిల్లు కట్టని కారణంగా కేజీబీవీ విద్యుత్ను కరెంటు అధికారులు కట్ చేయడంతో అధికారులతో మాట్లాడి కేజీబీవీ పాఠశాలకు కరెంటు ఏర్పాటు చేయించారు.కేజీబీవీలో శుద్ధజలాలు అందించడం కోసం మినరల్ వాటర్ ప్లాంట్ సామర్థ్యం పెంచడం కోసం రూ.50 వేలు మంజూరు చేశారు.అనంతరం వంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.బాలికలు హిమోగ్లోబిన్ పెంచుకునేందుకు కూరగాయలు తినాలని సూచించారు. ఈ కార్యక్రమములో కేజీబీవీ ఇన్చార్జి ప్రత్యేక అధికారి నామోజు సునీత, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏపీఎం అజయ్నాయక్, ఎంపీఓ రవి, ఈసీ ఏకస్వామి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా,వైద్యం, సంక్షేమం పైనే తను ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేకు విద్యార్థులు తమ సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.శివ స్వరూప రాణి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,మండల అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్,కాంగ్రెస్ మండల నాయకులు మేకల జగన్ రెడ్డి,వెంకటంపేట బాలయ్య,జమ్మల వెంకటేష్,సత్తిరెడ్డి,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కు వినతి

మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలంటూ పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.త్వరలోనే పాఠశాలను సందర్శించి సమస్యలను పరిష్కరిస్తారని ఆయన హామీ ఇచ్చారు.

సీనియర్ పాత్రికేయులు శర్మ అకాల మృతి

- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సంతాపం
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నివాళులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు నందిభట్ల జనార్దన శర్మ (60)హైదరాబాద్ లో మంగళవారం రాత్రి మరణించారు. మిర్యాలగూడ పట్టణంలో గోడ పత్రిక నుండి తెలిసిన వార్తలు రాస్తూ అంచేలాంచెలుగా రాష్ట్ర స్థాయి పత్రికలకు స్టాఫ్ రిపోర్టర్ గా పని చేశారు. మిర్యాలగూడ డివిజన్ ఆంధ్రప్రభ రిపోర్టర్ గా, అనంతరం నల్లగొండ జిల్లా ఆంధ్రప్రభ రిపోర్టర్ గా, హైద్రాబాద్ లో స్టాఫ్ రిపోర్టర్ గా, మన తెలంగాణ దిన పత్రిక స్టాఫ్ రిపోర్టర్ గా పని చేశారు. ఇటీవల అశ్వస్థతకు గురి కాగా గచ్చిబౌలి ఎఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చివరి శ్వాస వదిలారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు. కుమార్తే ఉన్నారు. ఆయన పార్థివ దేహాన్ని మిర్యాలగూడ రెడ్డి కాలనీ లోని ఆయన నివాసానికి తీసుకువచారు.

ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే సంతాపం

జనార్దన్ శర్మ మృతి పట్ల ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నల్లమోతు భాస్కర్, సంతాప%శీ% ప్రకటించారు. మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, వివిధ పార్టీల నాయకులు ఎం ఏ, కరీం, రామలింగ యాదవ్, రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్, సైదులు బాబు,ఖాదర్ తదితరులు ఉన్నారు.

ప్రజల ఆధ్వర్యంలో సంతాపం

జనార్దన్ శర్మ మృతి పట్ల స్థానిక ప్రెస్ క్లబ్ లో సంతాప సభ నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన అనేక వార్తా కథనాలు అందించి ప్రజలకు న్యాయం చేశారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు విలేకరి వృత్తిలో ఉండి ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు శర్మ మృతి జర్నలిస్టులకు తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజాహామీదుద్దీన్, రంగా శ్రీనివాస్, వాడపల్లి రమేష్, అయూబ్, జీ.వెంకన్న, మనోజ్, ఎండి అస్లాం, మహేష్, నాగ చారి, మంద సైదులు, అశోక్, నరేందర్ రెడ్డి, ఖాజా నాజిమోద్దీన్, రమేష్, నాగయ్య, అరుణ్, నాగా రాజు, నాగేందర్,బాబు, నక్క శ్రీను, శ్యామ్, భాస్కర్, వేణు, లు పాల్గొన్నారు.

పార్టీలో సభ్యత్వమున్న ప్రతి కార్యకర్తకూ ప్రమాద బీమా

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



బీఆర్ఎస్లో సభ్యత్వమున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా వస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కూన్ రెడ్డి జంగయ్య రూ.100 చెల్లించి బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొందారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో జంగయ్య మృతి చెందారు. ఈ నేపథ్యంలో జంగయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆదుకుంది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆయన భార్య భాగ్యమ్మకి దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రమాద బీమా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ కవచంగా పనిచేస్తోందని అన్నారు. ఉద్యమ కాలం నుంచి జెండా పట్టి సైనికుల్లా పనిచేస్తున్న కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,నీల రవి కుమార్, బొడ్డుపల్లి కృష్ణ,శిమర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల పట్టాలివ్వాలని వినతి

నవతెలంగాణ-మునగాల



మండలకేంద్రంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు పంపిణీ చేసి యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ గృహాలు నిర్మించాలని వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్పద్మావతికి ఆ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏండ్లుగా పేదలకు ఇండ్ల స్థలాలు లేక మండలకేంద్రంలోని దళిత గిరిజన బలహీనవర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు.2004లో పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన 14 ఎకరాల భూమిలో ప్రభుత్వ కార్యాలయాలు, పక్కాభవనాలు నిర్మించారని తెలిపారు. మిగిలినభూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద లందరికీ ఇండ్లు, స్థలాలు అందిస్తా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, సంఘం నాయకులు వెంకన్న, కిన్నెర వెంకన్న,లంజపల్లి చిన్న వెంకన్న, సాలె రవి, సాలె గోవిందు,లక్ష్మమ్మ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT. AT: IBRAHIMPATNAM
I.A.NO. 616 OF 2021 IN O.S.NO. 291 OF 2021

BETWEEN:
Godala Narsi Reddy ...Petitioner/plaintiff
And
Reddy Jayamma and others ...Respondents/defendants

NOTICE

To,
R-13. Goli Bharathamma. D/o.Goli Venkat Reddy, Ager major, Occ: Agriculture.
R-14. Goli Anjamma, D/o.Goli Venkat Reddy, Age:major, Occ: Agriculture.
R-15. Goli Alivelu. D/o.Goli Venkat Reddy, Age: major,Occ:Agriculture.
R-16. Goli Chittemma, D/o.Goli Venkat Reddy. Age: major. Occ: Agriculture.
R-17. Goli Nagi Reddy,S/o.Goli Venkat Reddy. Age: major, Occ: Agriculture,
R-18. GoliYadi Reddy, S/o.Goli Venkat Reddy.Age: major. Occ: Agriculture.
Respondents No.13 to 18 all are R/o.Erraguntapally Village, Gundla plaly Mandal, Nalgonda.District

WHEREAS the above-named petitioner filed the above petition i.e. I.A.No. 616 of 2021 in O.S.No. 291 of 2021, under order XXXIX Rule 1 & 2 of C.P.C. against you for restraining the respondents, their hein, or any one claiming through or under them, from alienating the petition schedule property in any way to third parties pending disposal of the suit

SCHEDULE OF PROPERTY

All that the agricultural land in Sy.No.548 admeasuring Ac.03-20, guntar. Sy.No.550 admeasuring Ac.0-21 guntas, Sy.No. 551 admeasuring Ac.01-11 guntas, Sy.No. 552 admeasuring Ac.O-30 guntas and Sy.No. 553 admeasuring Ac.14-23 guntas, total comes to admeasuring Ac.20-25 guntas, situated at Nallavellay Village, Yacharam Mandal, R.R. District, bounded by:
North: Road towards Nalgonda
South: Godakandia village shivaru
East: Land belongs to PeddollaMaisaiah
West: Land belongs to Sheelam Venkat Reddy

PLEASE take notice that the petition i.e.. I.A.No.616 of 2021 in O.S.No.291 of 2021 standi posted **to 09.02.2024** for your appearance. You are required to appear before the Hon'ble Court **on 09.02.2024 at 10-30 AM** in person or through an Advocate, failing which, the matter will be heard and decided in your absence

//BY ORDER OF THE COURT//
SD/-
CH.VENKAT REDDY
M.RAM MURTHY
ADVOCATES
#1048, Janapriys Apartments, Mohan Nagar, Kothapet, Hyderabad-35, Ph:9396693690

IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT CUM IV ADDITIONAL DISTRICT JUDGE AT KARIMNAGAR.
M.V. O.P.No. (436) of 2017.

Between:-
Kallem Guruppa. ...Sole Petitioner.
And
Thupakula Saidulu and others. ...Respondents.

To,
R-1;- Thupakula Saidulu, S/o. Bixam, Age 24 years, Occupation; Driver of Lorry bearing No. AP-07-T-4597. R/o. Salkunoor Village of Yamanapalli Mandal, Nalgonda District.

Whereas the above named Petitioners filed a Petition Under Section and (b) 166 (1) (a) and (b)of M.V. Act for grant of compensation on account of the the injuries sustained by him in a motor vehicle accident involving the **Lorry bearing No. AP-07-T-4597** being driven by you as mentioned above and whereas the notices sent to you by the Court several times and by post are returned as un-served. Hence substitute service is ordered against you.

Take Notice that the above O.P. is stands posted to **6-2-2024** for your appearance and Counter if any, and in case your failure to appear by person or through an Advocate on the said date at 10.30 a.m. before the Court mentioned above, the matter will be heard and determined in accordance with law.

//BY ORDER OF THE COURT//
Sd/-
(E. DILLESHWAR REDDY)
Advocate, Karimnagar,
Telangana State.

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.DIST. JUDGE::GUNTUR
M.V.O.P.NO: 80 / 2023

Between:
Kakarla Anitha & Others ... Petitioners
And
S.Chiranjeevi &Others ...Respondents

To,
R-2: Sri Naga Krishna Transport Company,Rep.by Ch Nagarjuna Kumar,Sy.No:711,Guntur Main Road,Damaracharla, Nalgonda Dist-508355, Telangana State.

పై నెంబరు ఒ.పి.ని పిటీషనర్లు కాకర్ల వెంకటరావు యాక్సిడెంట్లో మరణించినందున నష్టపరిహారం కొరుచు పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొన కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయుమని శ్రీ కోర్టు వారు ది. **06-03-2024**కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉ.గం. **10.30** ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 06-03-2024

బి. శ్రీనివాసరావు
పిటీషనర్స్ తరపు అడ్వకేట్,
గుంటూరు.
సెల్ : 9866003212

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT. AT: IBRAHIMPATNAM
O.S.NO 291 OF 2021

BETWEEN:
Godala Narsi Reddy ...Plaintiff
And
Reddy Jayamma and others ...defendants

NOTICE

To
D-13. Goli Bharathamma.D/o.Goli Venkat Reddy,Age: major. Occ: Agriculture,
D-14. Goli Anjamma. D/o.Goli Venkat Reddy.Age:major, Occ: Agriculture.
D-15. Goli Alivelu, D/o.Goli Venkat Reddy.Age: major. Occ:Agriculture.
D-16. Goli Chittemma, D/o.Goli Venkat Reddy.Age: major. Occ: Agriculture.
D-17. Goli Nagi Reddy, S/o.Goli Venkat Reddy. Age: major, Occ: Agriculture.
D-18. GollYadi Reddy, S/o.Goli Venkat Reddy.Age: major. Occ: Agriculture.
Defendants No.13 to 18 all are R/o.Erraguntapally Village, Gundla plaly Mandal, Nalgonda District.

WHEREAS the above-named plaintiff filed the above suit i.e., O.S.No.291 of 2021, against you for partition the suit schedule property

SCHEDULE OF PROPERTY

All that the agricultural land in Sy.No.548 admeasuring Ac.03-20. guntas, Sy.No.550 admeasuring Ac.0-21 guntas.Sy.No.551 admeasuring Ac.01-11 guntas, Sy.No. 552 admeasuring Ac.0-30 guntas and Sy.No.553 admeasuring Ac.14-23 guntas. total comes to admeasuring Ac.20-25 guntas, situated at Nallavellay Village, Yacharam Mandal, R.R.District, bounded by:
NORTH: Road towards Nalgonda
SOUTH: Godakandla village shivaru
EAST: Land belongs to PeddollaMaisaiah
WEST: Land belongs to Sheelam Venkat Reddy

PLEASE take notice that the above suit i.e., O.S.No.291 of 2021 stands posted **to 09.02.2024** for your appearance. You are required to appear before the Hon'ble Court **on 09.02.2024 at 10-30 AM** in person or through an Advocate, falling which the matter will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
SD/-
CH.VENKAT REDDY
M.RAM MURTHY
ADVOCATES
#1048, Janapriys Apartments, Mohan Nagar, Kothapet, Hyderabad-35, Ph:9396693690



నీటి పరిమాణం పెంచి వరి పైర్లను కాపాడాలి

నవతెలంగాణ-వేములపల్లి

సాగర్ కాలువకు విడుదల చేస్తున్న నీటిని పరిమాణం పెంచి జిల్లాలో ఎత్తిపోతలు, ఆయకట్టు కింద సాగు చేస్తున్న వరి పంటలు కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఎత్తిపోతల కింద ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుండి తాగు నీటి పేరుతో పాలేరు రిజర్వాయర్ కు సాగర్ నీటిని విడుదల చేసేందుకు అధికారులు మేజర్ల వద్ద, ఎత్తిపోతల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి నీటిని దిగువకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం లోని తాగు సాగునీటి అవసరాలు గుర్తించి నీటి పరిమాణం పెంచాలన్నారు. నీటి ని ఎక్కువగా విడుదల చేసి నల్లగొండ జిల్లాలో ఉన్న చెరువులు కుంటలు నింపి తాగునీరు తో పాటూ సాగర్ ఆయకట్టు పరిధిలో మరియు ఎత్తిపోతల కింద ఎండి పోతున్న పంట పొలాలను కాపాడాలని కోరారు . ఈ కార్యక్రమంలో రెమడాల బిక్షం, వల్ల ఎల్లయ్య, బొడ్డు సునీత ,బొమ్మగాని వెంకటయ్య, ఎడ్ల శ్రీను, అంజయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పాస్పోర్ట్ పోయినది

పులికంటి సుధీర్ కుమార్ తండ్రి:గోపాల్రావు, ఇం.నెం.6-3-212/1,కనకదుర్గ కాలనీ, రామగిరి, నల్లగొండ.నా యొక్క పాస్పోర్టు నెం.G3838238 గలది తేది:30.01.2024 నాడు ప్రకాశంబజార్ నుండి రామగిరికి ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది. దొరికినవారు సెల్: 9440107938 కు తెలియజేయగలరు.

లిఖితపూర్వక వాగ్మూలం

నేను **MANNE INDRASENA REDDY S/o.MANNE LAXMA REDDY,** వయస్సు:49 సం॥లు, వృత్తి:వ్యవసాయం,ఇం.నెం.2-42,గ్రా॥గుడిమల్కాపురం,మం॥ నారాయణపురం, యాదాద్రి భువనగిరి జిల్లా. నా ఆధార్ నెం.227843424863 లో **MANNE INDRASENA REDDY** గా నమోదు చేయబడింది. కానీ నా పేరు నా విద్య సర్టిఫికేట్ 10వ తరగతి మెమోలో **INDIRASENA REDDY MANNE S/o.Laxma Reddy** అని **Spelling Mistake** పడింది.కాబట్టి దయచేసి సంబంధిత కార్యాలయ అధికారుల ప్రయోజనాల దృష్ట్యా దయచేసి నా పేరును **INDRASENA REDDY MANNE** గా పరిగణించగలరు. పై వివరాలు వాస్తవమని లిఖితపూర్వకంగా తెలియజేయుచున్నాను.

ఎరువుల దుకాణాలు తనిఖీ

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
- జిల్లా వ్యవసాయ అధికారి పి శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-నార్కట్పల్లి



ఎరువుల దుకాణాల విక్రయదారులు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి పి శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. మండలంలోని ఎరువుల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయ కేంద్రాలలో ఉన్నటువంటి నిల్వలు , పిఓఎస్ మిషన్లో ఆన్లైన్ ద్వారా నిక్షిప్త నిలువలను సమీక్షించారు. మండలంలో ప్రస్తుత యాసంగి పంటకు సరిపడ యూరియా, డిఏపి, పొటాష్ , కాంప్లెక్స్ ఎరువులు అన్నిటిని అందుబాటులో ఉంచాలని, నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలని, ఏ విషయాలలో అతిక్రమించిన సంబంధిత చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని అదికృత డీలర్ లందరికీ సూచించడం జరిగింది అలాగే రైతులను ఉద్దేశించి ప్రస్తుత యాసంగి సీజన్లో పండించే పంటల వివరాలు సంబంధిత విస్తరణ అధికారుల ద్వారా నమోదు చేయించుకోవాలని తద్వారా రాబోయే పంటల కొనుగోలు సమయంలో అందరికీ సులభతరం అవుతుందని సూచించారు.

బెల్ట్ షాప్ నడుపుతున్న వ్యక్తికి జరిమానా

సంస్థాన్నారాయణపురం: బెల్టు షాపు ద్వారా మద్యం విక్రయిస్తున్న మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తికి తహసీల్దార్ రూ.50 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. అదేవిధంగా బెల్ట్ షాపులకు మద్యం విక్రయించిన వైన్స్ షాప్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పుట్టపాక గ్రామానికి చెందిన అశోక్ గతంలోనూ మద్యం విక్రయిస్తూ పట్టుపడడంతో సత్ప్రవర్తన కోసం తాసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. బైండోవర్ను అతిక్రమించి తిరిగి మద్యం అమ్ముతుండగా అతనిపై కేసు నమోదు చేసి రెండవ సారి తాసిల్దార్ ముందు హాజరు పరచగా బైండోవర్ను అతిక్రమించి నందుకు అతనికి తాసిల్దార్ రూ.50 వేలు జరిమానా విధించారు. బెల్టు షాపులకు మద్యం అమ్మిన వైన్స్ షాప్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం చౌటుప్పల్ ఏసీపీ ఆదేశాల మేరకు మండలంలోని పుట్టపాక, వాయిల్లపల్లి గ్రామాల్లో పోలీసులు తనిఖీ చేశారు. వాయిల్లపల్లి గ్రామానికి చెందిన వణం వెంకటేష్ దొంగచాటుగా మద్యం అమ్ముతున్న విషయాన్ని పోలీస్ గమనించారు. వెంకటేష్ని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసి తాసిల్దార్ వద్ద రూ.1 లక్షకు బైండ్ ఓవర్ చేశారు.

గ్రామపంచాయతీ నూతన కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నూతనకల్



కోమటిరెడ్డి ప్రతీక్రెడ్డి ఫౌండేషన్ సహకారంతో రూ.50 లక్షల వ్యయంతో మండలకేంద్రంలో నిర్మించనున్న గ్రామ పంచాయతీ నూతన కార్యాలయానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు బుధవారం శంకుస్థాపన చేశారు.రూ.70 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల పార్టీ అని, ప్రతి పేదవాడికి కాంగ్రెస్ హయాంలోనే న్యాయం జరుగుతుందన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అతి త్వరలో నెరవేరుస్తామన్నారు.అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. త్వరలో కల్యాణలక్ష్మీ లబ్దిదారులకు రూ.లక్ష నగదుతో పాటు తులం బంగారం అందజేస్తామన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిపై ఎమ్మెల్యే జగదీశ్రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు.కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి జగదీశ్రెడ్డికి లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్రెడ్డి, ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి,మండల అధ్యక్షుడు నాగం సుధాకర్రెడ్డి,ఎంపీడీవో ఇందిరా, తహసీల్దార్ శ్రీనివాసరావు, నాయకులు పగిళ్ల అశోక్రెడ్డి కట్ట మల్లారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి,తీగల మల్లారెడ్డి, చురకంటి చంద్రారెడ్డి బండారు లింగారెడ్డి, పసుల అశోక్యాదవ్ దరిపెల్లి వీరన్న,కిరణ్,తోణుకునూరి సైదులుగౌడ్, స్థానిక గ్రామ శాఖఅధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య,బండపల్లి సాగర్, జటంగి గణేష్యాదవ్, బుల్లెత్తు నాగరాజు అబ్బాస్అలీ, ఆయా గ్రామాల సర్పంచులు గోరుగంటి ఉషా రామకృష్ణారావు గుర్రం సత్యనారాయణ బోల్లెపల్లి అశోక్, గుర్రం సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు పూర్వవైభవం తీసుకొస్తా

● తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తానని తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం ఆయన నాగార్జునసాగర్ లోని వివిధ పాఠశాలల కార్యాలయాలను పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాఠశాలలను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో పాఠశాలలకు అన్ని రకాలుగా అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శర్మ సైదులు, వీరబాబు, సైదమ్మ, మంగ ,శ్రావణి, బుజ్జి బాబు,మల్లన్న టీం సభ్యులు రమావత్ దినేష్ నాయక్, శివకృష్ణ, దేవేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్, సతీష్, నరసింహ, మధు రాంబాబు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వివేక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని పెదనెమిల,ఎర్ర పహాడ్ గ్రామాలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య అధికారిణి అశ్వితరెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు తీగల గిరిధర్‌రెడ్డితో కలిసి యూత్ కాంగ్రెస్ మండల అధ్య క్షుడు పసులఅశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహి ంచారు. ఎర్రపహాడ్‌లో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రెటరీ రేసు రాములుగౌడ్, యాస యల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న,వార్డు సభ్యులు యాససోమిరెడ్డి, మల్లారెడ్డి,గుర్రం వెంకన్న, ఐతరాజుమధు, చిప్పలపల్లి రాంబాబు,బొల్క యాకమ్మ పసుల యాదగిరి, గొడిశాల లింగన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు,దరిపెల్లి వీరన్న, పన్నాల మల్లారెడ్డి,బొడ్డుపల్లి అంజయ్య,సర్పంచ్ బోల్లేపల్లి అశోక్,యువజన కాంగ్రెస్ నాయకులు ఇరుగు కిరణ్,మూడ్ మోహన్‌నాయక్, కొంగల నరేష్ యాదవ్, వీరబోయిన వెంకన్న, అనంతల మహేష్,మొరిగాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలో బహుజన కళావేదిక ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీయూఎస్ఐ(ఆర్ఎం) రాష్ట్ర అధికార ప్రతినిధి చామకూరినర్సయ్య, సీనియర్ కళాకారుడు ఎంసీపీఐయూ జిల్లా నాయకులు ఈదురు వీరపాపయ్య, సామాజిక అధ్యయన వేదిక దడిపల్లి వెంకట్, నోముల వంశీయాదవ్,బింగి శ్రీకాంత్, మామిడి సురేష్, శ్రీధర్ ,సూరిబాబు,వెంకన్న రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీకేంద్రాన్ని తనిఖీ తహసీల్దార్

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని చిల్పకుంట్లలో అంగన్వాడీకేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు బాలింతలకు పంపిణీ చేసే పౌష్టికాహారం, అందించే మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బత్తుల రేణుక, ఆయా వెంకటమల్లమ్మ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



స్లాట్ బుకింగ్ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సదరం సర్టిఫికెట్ పొందే దివ్యాంగుల కోసం నేడు ఉదయం 11 గంటలకు స్లాట్ బుకింగ్ షెడ్యూల్ విడుదల అవుతున్నట్లు డీఆర్డీఎ పిడి. కాలిందిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు సమీపంలోని మీసేవ కేంద్రాలలో 35 రూపాయలను చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకోని రసీదు పొందాలని అందులో సూచించిన తేదీ ప్రకారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అంగవైకల్య నిర్ధారణ పరీక్ష కోసం హాజరుకావాలని పేర్కొన్నారు. శారీరక వైకల్యం కల వారు ఫిబ్రవరి నెలలో 2,5,16,19,24 తేదీలు, అదేవిధంగా మార్చి నెలలో 1, 4, 16, 22, 26,తేదీలలో బుద్ధి మాంద్యం, మానసిక రుగ్మత గల వారికి ఫిబ్రవరి నెలలో 6, 20వ తేదీలు,మార్చి నెలలో 5, 19 తేదీలలో,కంటి రుగ్మత గల వారికి ఫిబ్రవరి నెలలో 7, 21వ తేదీలలో, మార్చి నెలలో 6, 20వ తేదీలలో, వినికిడి లోపం కలవారికి ఫిబ్రవరి నెలలో 8, 15వ తేదీలలో, మార్చి నెలలో 14, 21వ తేదీలలో సదరం క్యాంపులు నిర్వహించబడతాయని తెలిపారు.సదరం ధ్రువీకరణ సమయంలో మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, అర్హత లేని వారు ధ్రువీకరణ పొందుట, ఇప్పిచ్చుట శిక్షార్హమని తెలిపారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నాగార్జునసాగర్ సీఐ బిసన్న అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా బుధవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ నుంచి పైలాన్ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బిసన్న మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని సూచించారు. మద్యం సేవించి, అతి వేగంగా వాహనాలు నడపవద్దన్నారు. నియమాలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర ,తిరుమలగిరి సాగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





కోదండరాంను అడ్డుకోవడం రాజకీయ కుట్రలో భాగమే

నవతెలంగాణ-నల్లగొండటౌన్

రాజకీయ కుట్రలో భాగంగానే ప్రొఫెసర్ కోదండరామును ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయకుండా అడ్డుకోవడం జరిగిందని తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీజేఎస్ కార్యాలయంలో ప్రజాసంఘాల తో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గవర్నర్ కోటాలో ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిని న్యాయస్థానంలో తప్పుడు సమాచారము ఇచ్చి అడ్డుకోవడం ఏమైనా చర్య అన్నారు. కోదండరాంపై కేసీఆర్ కుట్రలు కొత్తేమి కాదని గత తొమ్మిది సంవత్సరములుగా అనేక రకాల దాడులకు పాల్పడ్డాడని ఆరోపించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు పగిళ్ల ఆంజనేయులు, ఐ ఎఫ్ టు యు జిల్లా నాయకులు దాసరి నరసింహ, మామిడాల ప్రవీణ్, అక్కినపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజాయుద్ధ నౌక, ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలు బుదవారం మిర్యాలగూడలో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సామజికవేత్త డాక్టర్ జాడి రాజు,టిటిఎఫ్ ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య లు మాట్లాడుతూ గద్దర్ పాటల ద్వారా ప్రజలను చైతన్య పర్చి తెలంగాణా సాధన కృషి చేశారని చెప్పారు.కార్యక్రమంలో రామయ్య, డేగ విటి, దశరథ్ నాయక్, దారం మల్లేష్ యాదవ్, సుదర్శన్,వెంకయ్య యాదవ్,సుధాకర్, హరి కృష్ణ,గురవయ్య నాగ నాయక్, రాంబాబు పాల్గొన్నారు.



సత్తిరెడ్డికి నివాళి

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని కలిమెర గ్రామ మాజీ సర్పంచ్ గుంటకండ్ల సత్తిరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం గ్రామంలోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయన భార్య కమలమ్మ కుమారుడు గుంటకండ్ల మధుసూదన్‌రెడ్డి, కుటుంబసభ్యులతో పాటు సర్పంచ్ పిన్నపురెడ్డి నర్సిరెడ్డి ఉపసర్పంచ్ నాగోజు వెంకటాచారి, నాయకులు తోటకూరి యాదయ్య, తండు గిరిబాబు, యాట సుధాకర్ రెడ్డి, పిన్నపరెడ్డి భరత్ రెడ్డి, ఏరు చంద్రయ్య, ముస్కు మారయ్య, చొల్లేటి వీరయ్య, తండు సైదులు, కత్తుల అయ్యన్న,గడ్డం యాదయ్య. పాల్గొన్నారు.

పంచాయతీ విధులను ఎంపీటీసీలకు ఇవ్వాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం పూర్తయిన సందర్భంగా పంచాయతీ విధులకు అధికారులను నియమించకుండా ఎంపీటీసీ సభ్యులకు అవకాశం కల్పించాలని ఎంపీటీసీల ఫోరం చిట్యాల మండల అధ్యక్షులు పెద్దబోయిన సత్తయ్య యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను ముందుండి పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు.బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బూతు లెవెల్ ఆఫీసర్ల(బి ఎల్ ఓ) సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓటు నమోదు ప్రక్రియలో బిఎల్ఓ ల బాధ్యత కీలకమని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి,దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్,ఆర్ ఐ బషీర్,కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల బిఎల్ఓ లు, పాల్గొన్నారు.



కాంగ్రెస్ సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్‌పాల్వాయి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆ పార్టీకి చెందిన సర్పంచులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి,అల్వాల్ రెడ్డి,సర్పంచులు కుంభం శ్రీనివాస్ రెడ్డి,పాక నగేష్ యాదవ్,జంగిలి లక్ష్మీప్రసన్న రవి,నిర్మల లూర్దయ్య,ఐతపాక జంగయ్య,సక్కుబాయి బిచ్చు నాయక్,మాధగోని శేఖర్,తదితరులు,పాల్గొన్నారు.



కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

విషవాయువులు వదులుతున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రావ పార్టీ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గుండ్రంపల్లి ,వెలిమినేడు, పిట్టంపల్లి ,ఏపూరు, మొగిలిదోరి, చిట్యాల గ్రామాల్లో గల కెమికల్, మెడికల్ పరిశ్రమల విషవాయువులు పీల్చడం మూలంగా ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని పేర్కొ న్నారు. గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి బోడిగ సైదులు, సీపీఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ మాట్లాడుతూ బి. వెల్లంల ప్రాజెక్టు ,పిల్లాయిపల్లి పెళ్లి, బస్వాపురం ప్రాజెక్టుకి సరిపోయే నిధులు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో గుండ్రంపల్లి శాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సభ్యులు సీమ అంజయ్య, కేతరాజు అంజయ్య బక్కపోశెట్టి, ఏర్పుల రాములు, జిల్లా లింగస్వామి, రాజు, రత్నం లింగస్వామి, బెదరకోట సైదులు, బొడిగె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మౌలాలిచిల్లా దర్గా ఉర్సు

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలోని అలీ సహాబ్ గుట్టపైన ఉన్న మౌలాలిచిల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు గ్రామ పెద్దలతో దర్గా పూజారి మొహమ్మద్ జానీ పాషా ఇంటి నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి గంధం సమర్పించారు. రెండవ రోజు ఉర్సు ఉత్సవం, మూడవరోజు దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ప్రజా ప్రతినిధులు, రామన్నపేట పట్టణ, మండల పరిసర ప్రాంతాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్ట అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గుట్ట పై వరకు సిసి రోడ్డు నిర్మించారు. గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. దయచేసి ప్రాధాన్యత ఇవ్వగలరు.

ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నూతన సంవత్సర 2024 కాలమానిని భువనగిరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కార ఉద్యమాల్లో ఏఐఎస్ఎఫ్ ప్రధాన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎం జానీ, సాయి చరణ్, సునీల్, శివ సాయిలు పాల్గొన్నారు.

ఉద్యమకారులను ముట్టుకుంటే కేసీఆర్‌కు శంకరగిరి మాణ్యాలే

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఉద్యమకారులను అణచాలని చూసిన, ఉద్యమకారులను కుట్రలు చేసి, శాసన మండలికి పోవడానికి అడ్డుకోవడం కెసిఆర్ కుట్రలు చేసి కోదండరామ్కు అన్యాయం చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. కెసిఆర్ ఉద్యమకారులను ముట్టుకుంటే శంకరగిరి మాణ్యాలు తప్పవని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం శివసేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు మద్దతుగా 'దీక్షలో ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఊదరి బాలమల్లేష్, గుండెబోయిన పవన్ కళ్యాణ్, నరేష్, పృద్వీరామ్, రాకేష్, పాల్గొన్నారు.

కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని మండల కాంగ్రెస్ నాయకులు తునికి మహేష్ రజక అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలానికి జెడ్పిటిసి గా ఎన్నికైన జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి మండలానికి ఏం అభివృద్ధి చేశారని కనీసం చీకటిమామిడి నుండి మర్యాల వరకు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు ఆ రోడ్డు పనులు కూడా ప్రారంభించలేదని మండల ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే మండలానికి ఏమి అభివృద్ధి పనులు చేశారని వెంకట్ రెడ్డి అనే స్థాయి లేదని హెచ్చరించారు.

వ్యాస రచన పోటీలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో వ్యాస రచన రామాయణం- నేటి యువతకు ఆదర్శం అనే అంశంపై వక్తృత్వం స్వాతంత్ర్యం-అమర వీరుల త్యాగాలు అనే అంశాలపై పోటీలు నిర్వహించడం జరిగింది బుధవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పట్టం కృష్ణ కుమార్ మరియు వనం వెంకటేష్ గారు వ్యవహరించారు కార్యక్రమానికి పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగెందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు రుద్ర చందు, ప్రధాన కార్యదర్శి అడేపు అరవింద్,సహాయ కార్యదర్శి అటిపాముల దర్శేందర్,కోశాధికారి సూరపల్లి జగదీష్,సంఘం కార్యవర్గ సభ్యులు మధినాల మహేష్,ముషం శ్రీనివాస్, భోగ సాయి, చిలువేరు ఉదయ్, ఎలే శివ శంకర్ మరియు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్ ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులువిద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

జై కేసారం గ్రామాన్ని పార్టీలకు అతీతంగా వార్డు మెంబర్ల సాయం, గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి చేశామని సర్పంచ్ కొర్పూరి సైదులు అన్నారు. బుధవారం పదవి వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పందుల శ్రీశైలం ఉప సర్పంచ్ బండమీది యమునా యాదగిరి వార్డు మెంబర్లు మాధగోని శేఖర్ గౌడ్,పల్లె మధు కృష్ణపల్లె శ్రీకాంత్,శారదా బిక్షమాచారి, నక్క లక్ష్మయ్య, జిండ్రు సంతోష్ రెడ్డి, నిమ్మల నీలిమ, లింగల స్వామి, గంగాదేవి మల్లేష్, కాసులబాద నరసింహ, నీల శేఖర్, బోదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీ వేణుగోపాల్‌కి సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట బుధవారం, యాదగిరిగుట్ట రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన టి వేణుగోపాల్ కి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, యాదగిరిగుట్ట పిఏసిఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట వార్డు మెంబర్ కళ్లెం విజయ జాంగిర్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి యాకూబ్, యూత్ అధ్యక్షులు ముత్యాల హరి, సుంచు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి చెంచు సమూహాల అభివృద్ధి కోసమే పీఎం జన్‌మన్

• అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహాఅభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ చెంచు సమూహాలను ప్రధాన స్రవంతి లోకి తీసుకువచ్చి అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద ఆయా శాఖలు జిల్లాలో 4 మండలం లలో 8 చెంచు హ్యాబి టేషన్ లలో చేపట్టే కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ తోపాటు 8 అనుబంధ లైన్ మంత్రిత్వ శాఖలు ఈ కార్యక్రమాలు అమలు చేస్తాయని ఆయన వివరించారు. ఈ పథకం ఆర్థిక సంవత్సరం 2023-24 నుండి 2025-26 వరకు అమలు చేయబడుతుందన్నారు. 11 కీలకమైన అంశాలపై దృష్టి సారించి మొత్తం రూ.24,104 కోట్ల రూపాయల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయింపు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, చందంపేట, గుండ్లపల్లి, నేరేడుగొమ్ము మండలాల పరిధిలోని నెల్లికల్, చిత్రియాల, గోనబోయిన పల్లె, కంబాలపల్లి, రేకుల వలయం, పొగిళ్ల, తిమ్మాపూర్, గన్నేరులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెంచు జనాభాకు ఈ సంక్షేమ కార్యక్రమాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం కింద జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 281 కుటుంబాలకు ఉపాధి హామీ జాబ్ కార్డులు వెంటనే అంద చేయాలని,స్వయం సహాయక గ్రూప్ ల ద్వారా వారి జీవనోపాధులకు రుణం మంజూరు చేయాలని ఆదేశించారు. ఎంపిడిఓలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

మిషన్ భగీరథ ద్వారా అన్ని గృహాలకు నల్లాల ద్వారా మంచి నీటి సదుపాయం కల్పించాలని మిషన్ భగీరథ ఈఈ ని ఆదేశించారు.ఇందుకు ఇంట్రా ద్వారా పైపు లైన్, ఓహెచ్ఎస్ఆర్.నిర్మాణం ప్రతి పాదనలు పంపాలని ఆదేశించారు. విద్య శాఖ ద్వారా బడి ఈడు పిల్లలు బడి లో చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్ ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా పేద చెంచులకు అంత్యోదయ కార్డ్ లు అంద చేయాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 11 అంగన్ వాడీలు పని చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కౌమార దశ బాలికలకు రుతు సంబంధిత సమస్యల పై అవగాహన శిబిరాలు నిర్వహించాలని,శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడి భవనాలు నిర్మాణం కు ప్రతి పాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సిసి.రోడ్లు కూడా నిర్మాణం చేయాలని ఆదేశించారు. డ్రైయిన్లు నిర్మాణం గ్రామాల వారీగా ప్రతి పాదన లు సిద్ధం చేసినట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ ద్వారా వారికి అవసరమైన మేకలు,పౌల్ట్రీ యూనిట్లు మంజూరు చేయాలని ఆదేశించారు.వైద్య శాఖ ద్వారా హెల్త్ క్యాంపు లు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ద్వారా అన్ని కుటుంబాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.ఉద్యాన శాఖ ద్వారా సెరి కల్చర్ కు సర్వే చేయాలని అన్నారు. పివిటిజీల అధీనం లో ఉన్న భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. పీఎం - జన్ మన్ కింద ఆదివాసీ లకు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, కులం సర్టిఫికెట్, జన్ దన్ బ్యాంకు అకౌంట్, మొదలగునవి వారి చేత ధరకాస్తు చేయించి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పివిటిజి లను జియో ట్యాగింగ్ చేయాలన్నారు. ఆదివాసీ లకు కిసాన్ క్రెడిట్, పిఎం క్రెడిట్, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, మొదలగు వాటిని ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్,ఆర్డిఓ లు రాములు(దేవరకొండ), చెన్నయ్య(మిర్యాలగూడ) సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలో విద్యార్థికి బంగారు పతకం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో గత 27వ తేదీన నకయామ ఫోటోఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో నల్లగొండ పట్టణంలోని వినాయక హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియాకు చెందిన విద్యార్థి ప్రణవ్ వివస్వాన్ గోల్డ్ మెడల్ సాధించారు. గెలుపొందిన విద్యార్థికి ఇంటర్నేషనల్ బుడోఖాన్ ప్రెసిడెంట్ సి.హనుమంతరావు మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ నాంపల్లి కనకరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నూతన సంవత్సర 2024 కాలమానిని బుధవారం యాదగిరిగుట్టలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఎల్లంకి మహేష్,పేరబోయిన మహేందర్ లు మాట్లాడారు.యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐవైఎఫ్ అని,రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల భర్తీ జరపాలని,గత పాలకులతో విసుగుచెందిన యువత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన నిరుద్యోగుల పక్షాన నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి నయీమ్,యాదగిరిగుట్ట మండల అధ్యక్షకార్యదర్శులు కంబాల వెంకటేష్,తోటకూరి శేఖర్, నాయకులు అనంతుల నర్సింహ్మ కోల హరీష్,పల్లెపాటి శేఖర్, శ్రీనివాస్ మల్లేష్ పాల్గొన్నారు.

సీఐ వెంకటేశ్వర్లుకు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట సిఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లను మండల సుమో, డిసిఎం ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన చాంబర్‌లో స్వాగతం పలుకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బట్టే భవన్, బలగొని గణేష్, గొరిగే కృష్ణ, బండ లింగస్వామి, ఎస్.కె మన్సూర్, సత్తిరెడ్డి, వీరమల్ల లింగస్వామి, బత్తుల సత్తయ్య, పిట్టల మహేష్, కొమ్ము రాములు, నోముల యాదయ్య, తదితరులు ఉన్నారు.

గద్దర్ జయంతి

నవతెలంగాణ-వలిగొండ



మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద గద్దర్ ఫోటోకు దండ వేసి బుధవారం ఘనంగా నివాళులర్పించారు గద్దర్ విప్లవ పార్టీ కార్యకర్త రచయిత గాయకుడు గద్దర్ గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విట్టల్ 1949 (2) 2 023 , ఆగస్టు 6) న విప్లవ కవి ఈయనకు గద్దర్ అను పేరును స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్ రాజ్యాన్ని వ్యతిరేకించిన గద్దర్ పార్టీ కు గుర్తుగా తీసుకోవడం జరిగింది కళాకారులు మాట్లాడుతూ ఆయన పాడే పాటలకు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుంటాయి దళిత పేదలు అనుభవిస్తున్న కష్టా నష్టాలను ఆయన బృందం కళ్లకు కట్టినట్లుగా పాటలు నాటకాల రూపంలో తెలియజేసేవారు ఆయన పాడిన పాటలకు మేము ఆకర్షితులమై కళాకారులంగా ఇప్పుడు మేము జీవిస్తూనే ఉన్నాము ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెనకబడ్డ కులాలకు ఎంతో చైతన్యాన్ని స్ఫూర్తిని నింపిన మా గద్దర్ అన్నకు ఘనజయంతి ఈ కార్యక్రమంలో కళాకారులు ఎస్సీ ఎస్ టి బీసీ మైనార్టీ సంఘాలు రాజకీయ నాయకులు ఘనంగా జయంతిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొత్త రామచందర్ మామిండ్ల రత్నయ్య రవీందర్ పెరమండ్ల యాదగిరి సాయిని యాదగిరి ఆకుల వెంకటేశం సత్తిరెడ్డి కొండూరు సత్తయ్య శీను గోదా అప్పయ్య పోలె పాక సత్యనారాయణ లోతుకుంట సర్పంచ్ బిక్షపతి కందుల అంజయ్య బిక్షపతి నరసింహ పోలేపాక బిక్షపతి పవన్ కుమార్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజా యుద్ధనౌక గద్దర్ 76వ జయంతి ఉత్సవాలను బుధవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని టై డై ఫంక్షన్ హాల్లో ప్రజా యుద్ధ లౌక గద్దర్ 76వ జయంతి ఉత్సవాలను బహుజన గళం వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గద్దర్ ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్ల లక్ష్మణ్ కోట రామచంద్ర రెడ్డి వినోద్ శ్రీనివాస్ సతీష్ వెంకటేశం రాజు రవి విఘ్నేష్ సంపత్ పరమేష్ నవీన్ మధు తదితరులు పాల్గొన్నారు